అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

సంపుటి - 2 సంచిక -41 శనివారం 12 ఏప్రిల్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




తెలంగాణ టెట్ షెడ్యూల్ విడుదల

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

### పూలే జయంతి సందర్భంగా

## సిఎం రేవంత్ నివాళులు



**హైదరాబాద్, ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త):** :మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ సహా మంత్రులు తదితరులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంబర్ పేటలో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## వైభవంగా ఒంటిమిట్ట కళ్యాణోత్సవం

### పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు



**కడప,ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త):** ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం కన్నులు పండుగ జరిగిందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒంటిమిట్ట కోదండరాముని కల్యాణోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు పాల్గొన్నారు. స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వేదికపై నుంచి సీతారాముల కల్యాణం తిలకించారు. అనంతరం వేడుకను ఉద్దేశించి ప్రసంగించారు. పరిపాలన అంటే రామ పాలన జరగాలని అందరూ కోరుకుంటారన్నారు. త తిరుపతి నుంచి ఒంటిమిట్ట వచ్చే సర్క్యూట్ ను అభివృద్ధి చేయాలి. కొండలపై ఆయుర్వేద మొక్కలు నాటాలి. టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తాం. టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తాం. దేవాలయాలు లేకుంటే కుటుంబ వ్యవస్థ ఉండేది కాదు. ప్రపంచంలో ఇటువంటి వ్యవస్థ లేదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రామరాజ్యం తేవడమే నా ఆకాంక్ష అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీరాముని సాక్షిగా రాష్ట్రం ప్రతిఒక్కరికి న్యాయం చేస్తానని.. భారత దేశం ప్రధాని నాయకత్వంలో రామరాజ్యం గా అభివృద్ధి చెందుతుందన్నారు.



## తెలంగాణ తెచ్చుకుందే ఉద్యోగాల కోసం

వరంగల్‌లో మెగా జాబ్ మేళా

ప్రారంభించిన మంత్రులు

త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్

వెల్లడించిన మంత్రి సీతక్క

## తెలంగాణ లోకాయుక్తగా రిటైర్డ్ జడ్జి ఎ. రాజశేఖర్ రెడ్డి

ఉప లోకాయుక్తగా జగ్జీవన్ కుమార్ నియామకం

హెచ్ఆర్సీ ఛైర్ పర్సన్‌గా షమీమ్ అక్తర్ నియామకం

నియామక ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి జస్టిస్ షమీమ్ అక్తర్



### ఫ్యూచర్ సిటీ మెట్రో విస్తరణకు

## డిపిఆర్ సిద్ధం చేయండి

- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం
- మూసీ రివర్ ఫ్రంట్ పనుల్లో వేగం పెంచండి
- బాపూఘాట్‌లో గాంధీ సరోవర్ నిర్మాణం
- మీరాలం ట్యాంక్‌పై బ్రిడ్జి నిర్మాణ పనులు
- అధికారులతో సమీక్షించిన సిఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త): మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాపూఘాట్లో నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్‌తో పాటు మీర్ అలం ట్యాంక్ పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను సీఎం పరిశీలించారు. మీర్ అలం ట్యాంక్‌పై బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈలోగా అందుకు అవసరమైన సర్వేలు, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్లు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

### 400 ఎకరాలు

## దోపిడీకి స్కెచ్




- ఆర్థిక నేరానికి తెరలేపిన రేవంత్ ప్రభుత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు
- 400 ఎకరాలు పక్కాగా అటవీ భూములే
- దానిపై రుణాలు ఎలా తెచ్చరో చెప్పాలి
- దీనిపై సిబిఐ విచారణ జరగాల్సిందే
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడం అనే 3డీ మంత్రంతో పాలన చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి తెరలేపిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు జరుగు తున్నాయని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో జరిగిన పర్యావరణ విధ్వంసాన్ని చూసి దేశం మొత్తం విస్తుపోయిందన్నారు. ఆ 400 ఎకరాలు అటవీ భూమేనని, సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా ఆ విషయాన్ని చెబుతున్నానని స్పష్టం చేశారు.

### తమిళనాడులో బీజేపీ-అన్నాడీఎంకే

## పొత్తు ప్రకటించిన అమిత్ షా

- అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని వెల్లడి
- పళనిస్వామి సారథ్యంలో ఎన్నికలకు వెళతామన్న అమిత్ షా
- పొత్తు కోసం ఎలాంటి షరతులు, డిమాండ్లు పెట్టలేదని స్పష్టీకరణ
- ఇది ఆహ్వానించదగ్గ పరిణామం అన్న పవన్ కల్యాణ్

ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త): తమిళనాడులో అన్నాడీఎంకే, బీజేపీ పొత్తు ఖరారు అయింది. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. ఈ మేరకు కేంద్ర మంత్రి అమిత్ షా అధికారిక ప్రకటన చేశారు. పళనిస్వామి నాయకత్వంలోనే అన్నాడీఎంకే ఎన్నికలకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు. మిగతాది 2లో...



### అభివృద్ధి..వారసత్వం

## లక్ష్యంగా పయనం

2036 ఒలంపిక్స్ కోసం భారతత్వం

విపక్షాలది కుటుంబ రాజకీయం

వారికి అభివృద్ధి కన్నా స్వప్రయోజనాలే ముఖ్యం

వారణాసిలో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం

ఇటీవలి అత్యాచార ఘటనపై అధికారులతో ఆరా




2లో



## బనకచర్లపై ఏపీ ముందుకు వెళ్లకుండా చూడండి

: జీఆర్ఎంబీకి తెలంగాణ లేఖ

గోదావరి నదీ యాజమాన్య బోర్డుకు లేఖ రాసిన తెలంగాణ నీటి పారుదల శాఖ ఈఎన్సీ

పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతలపై టెండర్లు చేపట్టకుండా చూడాలని విజ్ఞప్తి

ఈ నెల 7వ తేదీన జరిగిన సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించామని వెల్లడి

2లో

అమృతంలా ప్రజల పత్రికం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# డిపిఆర్ సిద్ధం చే యండి

(మొదటి పేజీ తరువాయి)
శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మూసీ పునరుజ్జీవనంపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్తో పాటు- మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మీర్ అలం ట్యాంక్ పై నిర్మించే బ్రిడ్జికి సంబంధించి కన్సెల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రదర్శించారు. రెండున్నర కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జిని అద్భుతంగా నిర్మించాలని, అదే సమయంలో సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అత్యంత ప్రాధాన్యముండే డిజైన్లను ఎంచుకోవాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. ఈ బ్రిడ్జితో పాటు మీర్ ఆలం ట్యాంక్‌లో వివిధ చోట్ల ఐలాండ్లా ఉన్న మూడు ప్రాంతాలను పర్యాటకులను ఆకట్టుకునేలా అందంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. సింగపూర్ లోని గార్డెన్స్ బై ది బే ను తలపించేలా బర్డ్స్ పారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా ఈ మూడు ఐలాండ్లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వెడ్డింగ్ డెస్టినేషన్ కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతో పాటు- అడ్వెంచర్ పార్క్, థీమ్ పార్క్, అంఫీ థియేటర్లు ఏర్పాటు- చేసేందుకు వీలుగా డిజైన్లు ఉండాలన్నారు. బోటింగ్ తో పాటు- పర్యాటకులు విడిది చేసేలా రిసార్ట్స్, హోటల్స్ అందుబాటు-లో ఉండాలని సూచించారు. ట్యాంక్ లో నీటిని శుద్ధి చేయటంతో పాటు- ఐలాండ్ ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలని చెప్పారు. పీపీపీ మోడల్లో ఈ ఐలాండ్ జోన్ను అభివృద్ధి చేసేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. మీర్ అలం ట్యాంక్లో నీటి లభ్యతను, వరద వచ్చినప్పుడు ఉండే నీటి ప్రవాహ తీవ్రతను ముందుగానే అంచనా వేసుకొని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు చూపుతో డిజైన్లు చేసుకోవాలని సీఎం ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన హైడ్రాలజీ తో పాటు- పర్యావరణానికి సంబంధించి నిపుణులు, లేదా ఆ రంగంలో పేరొందిన సంస్థలతో సర్వే చేయించాలని, ఆ నివేదికల ఆధారంగా అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మీర్ అలం బ్రిడ్జితో పాటు- ఈ ఐలాండ్ జోన్ను పక్కనే ఉన్న జూ పార్కుకు అనుసంధానం చేయాలని సూచించారు. ఇక్కడి డెవెలప్మెంట్ ఎ÷-లాన్ను దృష్టిలో పెట్టు-కొని జూ పార్కును అప్ గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జూ అధికారులతో సంప్రదింపులు జరిపి, నిబంధనల ప్రకారం అప్ గ్రేడ్ చేసేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పర్యాటకులను మరింత ఆకట్టు-కునేలా అభివృద్ధి ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు.

### ట్రిపుల్ ఆర్ పనులు వేగవంతం చేయండి
### అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే దీనిపై గతంలో ఇచ్చిన సూచనల ఆధారంగా త్వరగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అలాగే ఆర్ఆర్ఆర్ సమీపంలోనే భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్ నిర్మాణానికి రూపకల్పన చేయాలని సూచించారు. ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారులపై సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకించి రీజనల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారులపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు.ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్ మెట్రో విస్తరణపైనా సమీక్షించిన సీఎం.. ఫ్యూచర్ సిటీ- వరకు మెట్రోను విస్తరించాలని నిర్ణయం తీసుకున్నట్లు- చెప్పారు. ఇందుకోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మెట్రో రెండో దశ ప్రతిపాదనలు, కేంద్రం అనుమతులపైనా సమీక్షించిన సీఎం.. ఇందుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలన్నారు.

### తమిళనాడులో బీజేపీ-అన్నాడీఎంకే
# పొత్తు ప్రకటించిన అమిత్ షా

అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో కలిసి చెన్నైలో అమిత్ షా విలేకరుల సమావేశం నిర్వహించారు. 1998లో అప్పటి ముఖ్యమంత్రి జయలలిత నేతృత్వంలో బీజేపీ, అన్నాడీఎంకే కూటమిగా ఏర్పడి లోక్‌సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన విషయాన్నిఆయన గుర్తు చేశారు. ఈ పొత్తు కోసం అన్నాడీఎంకే ఎలాంటి షరతులు, డిమాండ్లు పెట్టలేదని అమిత్ షా తెలిపారు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో బీజేపీ జోక్యం చేసుకోదని స్పష్టం చేశారు. ఈ పొత్తు రెండు పార్టీలకు లాభదాయకమని ఆయన అభిప్రాయపడ్డారు. సీట్ల కేటాయింపు వంటి అంశాలను త్వరలో నిర్ణయిస్తామని వెల్లడించారు. స్టాలిన్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని, ప్రజల దృష్టిని మరల్చేందుకు సనాతన ధర్మం, త్రిభాషా విధానం వంటి అంశాలను తెరపైకి తెస్తోందని అమిత్ షా విమర్శించారు.

**ఇది ఆహ్వానించదగ్గ పరిణామం అన్న పవన్ కల్యాణ్**

తమిళనాడు రాజకీయాల్లో నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, అన్నాడీఎంకే పార్టీల మధ్య పొత్తు కుదిరింది. దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. బీజేపీ-అన్నాడీఎంకే కూటమికి శుభాకాంక్షలు అంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. తమిళనాడులో బీజేపీ, అన్నాడీఎంకే కలిసి ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించుకోవడం ఆహ్వానించదగిన పరిణామం అని అభివర్ణించారు. కూటమి తరపున సీఎం అభ్యర్థిగా పళనిస్వామి పేరు ప్రకటించారని, తద్వారా పాలనాపరమైన అనుభవం ఉన్నవారికి బాధ్యతలు అప్పగిస్తామని తమిళనాడు ప్రజలకు కూటమి తెలియజేసిందని పవన్ కల్యాణ్ వివరించారు. ఈ సందర్భంగా పళనిస్వామికి అభినందనలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.
ఎన్డీయే పాలనా విధానాల ద్వారా రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమవుతుందని, తమిళనాడు రాష్ట్రానికి ఎన్డీయే కూటమి ద్వారా కచ్చితంగా మేలు చేకూరుతుందని స్పష్టం చేశారు.

# అభివృద్ధి..వారసత్వం లక్ష్యంగా పయనం

వారణాసి,ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త):
భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని ప్రధాని మోడీ అన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ప్రతిపక్షాలపై విరుచుకు పడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. పులే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్' నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు. గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. 70 ఏళ్లు దాటిన ముగ్గురు లబ్ధిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. ఇదిలావుంటే వారణాసిలో చోటుచేసుకున్న దారుణ సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. 6 రోజుల్లో 23 మంది వ్యక్తులు.. 19 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడిన అమానవీయ ఘటన ఇటీవల




వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఇది ప్రధాని మోదీ దృష్టికి చేరడంతో ఆయన ఆరా తీశారు. శుక్రవారం వారణాసి కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మోదీ వారణాసిలో పర్యటించిన సందర్భంగా ఇటీవల జరిగిన అత్యాచార ఘటన గురించి జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్, డివిజనల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. మార్చి 29వ తేదీన బాధిత యువతి కొంతమంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సామూహిక అత్యాచారం గురించి వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఆ యువతి వెల్లడించిన వివరాల ప్రకారం.. కొందరు యువకులు తనను పలు హోటళ్లకు, హుక్కా బార్లకు తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పింది. దర్యాప్తు జరిపిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. కోర్టు వారిని జ్యుడీషియల్ కస్టడీకి పంపింది.

# తెలంగాణ టెట్ షెడ్యూల్ విడుదల
## జూన్ 15 నుంచి 30 వరకు టెట్ పరీక్షలు

హైదరాబాద్,ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త): తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదలైంది. జూన్ 15 నుంచి 30 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలు ఏప్రిల్ 15 నుంచి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపింది. తెలంగాణలో ఏడాదిలో రెండుసార్లు టెట్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని గతేడాది జులైలో ప్రకటించింది. ఇందులో భాగంగా గతేడాది డిసెంబర్‌లో టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం.. ఈ ఏడాది జనవరిలో పరీక్షలు నిర్వహించింది. జనవరిలో జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 2.75లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. దాదాపు 2లక్షల మందికి పైగా హాజరయ్యారు.

# తెలంగాణ తెచ్చుకుందే ఉగ్యోగాల కోసం
## వరంగల్‌లో మెగా జాబ్ మేళా ప్రారంభించిన మంత్రులు

వరంగల్,ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త): తెలంగాణ తెచ్చుకుంది ఉద్యోగాల కోసమేనని మంత్రి సీతక్క తెలిపారు. వరంగల్ ఎంకే నాయుడు కన్వెన్షన్‌లో శుక్రవారం మెగా జాబ్‌మేళా నిర్వహించగా, మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మెగా జాబ్‌మేళాకు భారీ స్పందన వచ్చిందని అన్నారు. భారీ సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 60వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు. త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఇలాంటి జాబ్‌మేళాను నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని సూచించారు. అవకాశాలు వస్తే వాటిని వదులుకోవద్దని అన్నారు. తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని చెప్పారు. సొంత ఊరు దాటితేనే.. భవిష్యత్తు బంగారం అవుతుందని మంత్రి సీతక్క తెలిపారు. 60 కంపెనీల ద్వారా 11వేల ఉద్యోగాలు కల్పిస్తున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల ముందు తాము చెప్పామని.. అందులో భాగంగానే ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌పై ప్రత్యేక దృష్టి సాధించారని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలపై పదేళ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 60వేల ఉద్యోగాలు కల్పించామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే కష్టం.. అందుకే ఇలాంటి జాబ్‌మేళాను నిర్వహించామని తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగం దక్కుతుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# 400 ఎకరాలు దోపిడీకి స్కెచ్

(మొదటి పేజీ తరువాయి)
హెచ్‌సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ఈ స్కామ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. అందుకు గాను .. సదరు కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. సుప్రీంకోర్టు తీర్పులు, ఆర్బీఐ గైడ్‌లైన్సులను తుంగలో తొక్కారని చెప్పారు. అటవీ భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్నారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. వాల్టా, ఫారెస్టు చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘించింది. బీజేపీ ఎంపీ సారధ్యంలోనే బ్రోకరేట్ కంపెనీ తీసుకొచ్చారు. ఆ ఎంపీకి రేవంత్ అనుచితి లబ్ధి చేకూరుస్తున్నారు. త్వరలోనే ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెబుతానన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రం, ఆర్బీఐ, సీబీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐవో దర్యాప్తు చేయాలని కోరుతున్నాం. 400 ఎకరాలకు టీ-జీఐఐసీకి యజమాని కాదు. తమది కాని భూమిని టీ-జీఐఐసీ తాకట్టు- పెట్టింది. మోసపూరిత భూమిని తాకట్టు పెట్టుకుని బ్యాంకు రుణం ఇచ్చింది. 400 ఎకరాల భూమి విలువ రూ.5,239 కోట్లు- అని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ చెబుతున్నది. అదే భూమి విలువ రూ.30 వేల కోట్లు- అని రెవెన్యూ శాఖ చెప్పింది. లేని భూమి ఉన్నట్లు చూపి లోన్ తీసుకోవాలని చూశారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. తమది కాని భూమిని టీ-జీఐఐసీ ఎలా తాకట్టు పెడ్తుందని కెటిఆర్ ప్రశ్నించారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందన్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే సీవీసీ, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా.. 10వేల కోట్లు తెచ్చారన్నారు. లిటిగేషన్ భూమికి ఐసీఐసీఐ బ్యాంకు ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు. ఫీల్డ్ విజిట్ చేయకుండానే బ్రోకర్ ఆధారంగా బ్యాంక్ ప్రభుత్వానికి రుణం ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.

### తెలంగాణ లోకాయుక్తగా రిటైర్డ్ జడ్జి ఎ. రాజశేఖర్ రెడ్డి నియామకం


జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి | జస్టిస్ షమీమ్ అక్తర్

హైదరాబాద్,ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త): తెలంగాణ లోకాయుక్తగా రిటైర్డ్ జడ్జి ఎ. రాజశేఖర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉప లోకాయుక్తగా బీ.ఎస్. జగ్జీవన్ కుమార్, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్‌గా షమీమ్ అక్తర్ నియమితులయ్యారు. మానవ హక్కుల కమిషన్ సభ్యులుగా శివాడి ప్రవీణ, బి. కిశోర్‌లను ప్రభుత్వం నియమించింది. దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న మానవ హక్కుల కమిషన్ చైర్మన్, లోకాయుక్త, ఉపలోకాయుక్త పోస్టుల భర్తీ కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 5వ తేదీన సచివాలయంలో సమావేశమైన సెలక్షన్ కమిటీ అభ్యర్థుల జాబితాను పరిశీలించి వీరి పేర్లను ఖరారు చేసింది.

# వేల కోట్ల కమీషన్ పోయిందని కేటీఆర్‌కు అక్కసు: మహేశ్ కుమార్ గౌడ్

**పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ వేలాది ఎకరాలను విక్రయించిందన్న టీపీసీసీ చీఫ్**

**కంచ గచ్చిబౌలి భూముల గురించి పదేళ్లు ఎందుకు పోరాడలేదని ప్రశ్న**

**కోకాపేటలో వేలాది ఎకరాలను విక్రయించారని ఆగ్రహం**

హైదరాబాద్,ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త): బిల్లీరావుతో కుదుర్చుకున్న వేల కోట్ల రూపాయల కమీషన్ ఒప్పందం చేజారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆక్రోశంతో మాట్లాడుతున్నారని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వేలాది ఎకరాల భూమిని విక్రయించారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ ఉన్న వేలాది ఎకరాల భూమిని తమ అనుయాయులకు కట్టబెట్టిందని ఆయన దుయ్యబట్టారు. కంచ గచ్చిబౌలి భూముల గురించి గత పదేళ్లలో ఎందుకు పోరాడలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూములు కోర్టు వివాదంలో ఉన్నప్పుడు ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుప్రీంకోర్టులో పోరాడి 400 ఎకరాలను సాధించిందని, లేకుంటే అవి ఐఎంజీ చేతికి వెళ్లేవని అన్నారు. కోకాపేటలో వేల ఎకరాలను రూ. 100 కోట్లకు ఎకరం చొప్పున విక్రయించలేదా అని మహేశ్ కుమార్ గౌడ్ నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేలాది ఎకరాలను విక్రయించినప్పుడు పర్యావరణం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. 400 ఎకరాల భూముల్లో కంపెనీలు వస్తే రాష్ట్రంలో లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని ఆయన అన్నారు.

# బనకచర్లపై ఏపీ ముందుకు వెళ్లకుండా చూడండి

### : జీఆర్ఎంబీకి తెలంగాణ లేఖ

హైదరాబాద్,ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త):
గోదావరి - బనకచర్లపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా చూడాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ)కు లేఖ రాసింది. ఈ మేరకు తెలంగాణ నీటి పారుదల శాఖ ఈఎన్సీ (ఇంజినీర్ ఇన్ చీఫ్) కార్యాలయం జీఆర్ఎంబీకి లేఖను పంపింది. పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతల పథకాలకు సంబంధించి ఎలాంటి టెండర్లు చేపట్టకుండా చూడాలని ఆ లేఖలో తెలంగాణ కోరింది. ఈ నెల 7వ తేదీన జరిగిన సమావేశంలో ఇదే



అంశాన్ని ప్రస్తావించామని గుర్తు చేసింది. గోదావరి-బనకచర్ల ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని జీఆర్ఎంబీ ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ సభ్యులు చెప్పారని గుర్తు చేసింది. అయితే మరుసటి రోజే ఆంధ్రప్రదేశ్ జలహారతి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిందని పేర్కొంది. కాబట్టి ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్‌ను తక్షణమే నిలువరించాలని తెలంగాణ కోరింది. గోదావరి-బనకచర్ల అనుసంధానానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో 16ను జారీ చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ జీఆర్ఎంబీకి లేఖ రాసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీని కూడా లేఖకు జత చేసింది.

# ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

- రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ మంత్రి కొండ సురేఖ - పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

- మెగా జాబ్ మేళాను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మంత్రులు - నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఉద్ఘాటించిన మంత్రులు









**వరంగల్/ఏప్రిల్ 11(జర్నలిస్ట్ వార్త):** ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అభిప్రాయపడ్డారు. వరంగల్(తూర్పు)నియోజక వర్గ పరిధిలోని ఏం కే నాయుడు కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను సహచర మంత్రి ధనసరి అనసూయ(సీతక్క)తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రులు కొండా సురేఖ, సీతక్క, కలెక్టర్లు పరిశీలించారు. తొలిత 17 మంది నర్సింగ్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మంత్రులు, కలెక్టర్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులకు గణమాలలు వేసి, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాను ఉద్దేశించి మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఆకాంక్షతో ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా 2లక్షల ఉద్యోగాలను కల్పించాలని ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణకు దేశ, విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని అన్నారు. తెలంగాణ రైజింగ్ ఇక ఆగదని, ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్గా మనం నిలిచామని మంత్రి తెలిపారు. నిరుద్యోగుల బాధలను గుర్తించే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 59 వేల వివిధ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరిగింది. ఒకే ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తెలంగాణలోని ప్రజా ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు. నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగం లోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 65 కి పైగా వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అర్హత ఉండి సాధించే సత్తా ఉంటే అవకాశాలు లభిస్తాయని అందివచ్చిన అవకాశాలను వదులు కోవద్దని జాబ్ ద్వారా ఆత్మసంతృప్తి లభిస్తుందని భవిష్యత్తులో ఉన్నతం గా ఎదగడానికి అప్ గ్రేడ్ కావడానికి ఇలాంటి ఉద్యోగాలు ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తాయని, ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు. కంపెనీ ప్రతినిధులు మానవత దృక్పథం తో నిరుద్యోగ అభ్యర్థులకు అవసరం మేరకు శిక్షణ అందజేసి ఉద్యోగాలు ఇవ్వాలని తెలిపారు. నిరుద్యోగ సమస్య ను పారద్రోలడానికి ఇలాంటి జాబ్ మేళా లు ఎంతగానో ఉపయోగపడతాయని, వరంగల్ జిల్లా లో ప్రాధాన్య క్రమం లో నియోజక వర్గాల వారిగా జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇప్పటికే పరకాల భూపాలపల్లి నియోజక వర్గాల్లో జాబ్ మేళా లు ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి కొండ సురేఖ తెలిపారు. మంత్రి వర్యులు ధననసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించడం చరిత్రాత్మకం అని మంత్రి సురేఖ ను అభినందించిన మంత్రి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నది ఉద్యోగాల కోసమని రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగాల కోసం యువకులు పోరాడి సాధించుకున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గడచిన సంవత్సర కాలం లో 59 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని కుటుంబ సభ్యులకు భారం కాకుండా ఈ ఉద్యోగాలు తోడ్పాటును అందిస్తాయని సుమారు 11 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయని రాబోయే కాలం లో రాష్ట్ర వ్యాప్తం గా 14 వేల అంగన్వాడీ ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తం గా వివిధ విభాగాల్లో ఖాళీ గా ఉన్న ఉద్యోగాల వివరాలు సేకరిస్తున్నామని, అప్పటి వరకు ఖాళీ గా ఉండకుండా ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం అవుతూనే ఇలాంటి జాబ్ ల ద్వారా ఉపాధి అవకాశాలు పొందాలని, నిరాశ నిస్పృహలకు లోను కాకుండా ఎక్కడ ఉద్యోగ అవకాశం వచ్చినా సద్వినియోగం చేసుకోవాలని దీని ద్వారా పనిలో అనుభవం నైపుణ్యం లభిస్తుందని అన్నారు. ఏ ఉద్యోగం చేసిన ఉన్నత చదువులు చదువుకోవాలని అలా ఎంతోమంది కలెక్టర్లు గా ఉన్నత ఉద్యోగాలు సాధించారని, తల్లిదండ్రుల కు నిరాశ కలిగించవద్దని, రాబోయే కాలం వరంగల్ జిల్లాకు స్వర్ణ యుగం అని సుదీర్ఘ కాలం పెండింగ్ లో ఉన్న మామునూరు ఎయిర్పోర్ట్ జిల్లాకు రావడం ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రుల సమష్టి కృషికి నిదర్శనమని, రాబోయే కాలంలో వరంగల్ నగరానికి పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పన జరగాలని, వరంగల్ నగరం పెద్ద ఎత్తున అభివృద్ధి జరగాలని హైదరాబాద్ తర్వాత రెండవ పెద్ద నగరంగా వరంగల్ ఉండాలనేదే ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు. వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి వైపు పయనించుటకు ముఖ్యమంత్రి వేల కోట్ల రూపాయలను కేటాయించినట్లు



మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, టాస్క్ సీఈఓ రెడ్డి, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, పోశాల పద్మ, కావేటి కవిత, బైరబోయిన ఉమ, బాల్నే సురేష్, బసవరాజు కుమారస్వామి, ఫుర్కాన్ బల్దియా అదనపు కమిషనర్ జోనా, జడ్ పి సి ఈ ఓ రామ్ రెడ్డి, డి ఆర్ డి ఏ కౌసల్య, సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్ ఏం హెచ్ ఓ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## చింత నెక్కొండలో జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు



**పర్వతగిరి/ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మహాత్మ జ్యోతిరావు పూలే చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గటిక మల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గటిక మల్లయ్య మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ లను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో దురాచారాలను, మూఢనమ్మకాలను పారద్రోలి మానవ సమాజంను సమ సమాజం వైపు తీసుకెళ్లాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లెపాటి రామచంద్రరావు, ఇద్దం దూడయ్య, గెల్లి ఉప్పలయ్య, గుగులోతు కిషన్, దబ్బెట యాలాద్రి, తూర్పాటి గణేష్, కోడూరు రాజు, తుల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చింత నెక్కొండలో ఉచిత కంటి వైద్య శిబిరం



**పర్వతగిరి/ఏప్రిల్ 11(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామంలో గ్రామీణ హితకారిణి సేవా సంఘం ఆధ్వర్యంలో శరత్ (ఐ) హాస్పిటల్ నిర్వాహకులు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. శిబిరంలో పలువురికి కంటి పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులను, కంటి అద్దాలను పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఆపరేషన్లకు సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా సంఘం చైర్మన్ గటిక మల్లయ్య మాట్లాడుతూ గ్రామస్తులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని కంటిచూపు మెరుగు పరచుకోవాలన్నారు.

---

# సమాజం కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే

- 199వ, పూలే జయంతిలో రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ







**వరంగల్/ఏప్రిల్ 11(జర్నలిస్ట్ వార్త):** ములుగు రోడ్డులోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి మంత్రి సురేఖ, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కలెక్టర్లు డాక్టర్ సత్య శారద ప్రావీణ్య పూలమాల వేసి నివాళులర్పించారు. సమాజంలో అన్ని వర్గాల సమానత్వం కోసం పోరాడిన మహనీయులలో మహాత్మా జ్యోతిబా పూలే ఒకరని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ములుగు రోడ్డు జంక్షన్ లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి కేఆర్ నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఆనాటి సమాజంలోని రుగ్మతలను పారద్రోలడానికి ఉద్యమిస్తూ, భవిష్యత్ తరాలకు మార్గం చూపిన మహనీయుల్లో జ్యోతిబాపూలే ఒకరని పేర్కొన్నారు. అంటరానితనాన్ని రూపుమాపేందుకు, విద్యా విషయంలో పూలే దంపతులు చేసిన కృషి ఎంతో గొప్పదన్నారు. సమానత్వం కోసం వారు చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. మహిళలు విద్యావంతులు కావాలని చెప్పిన మొదటి వ్యక్తి జ్యోతిబా పూలే అని అన్నారు. జ్యోతిబాపూలే సతీమణి అయిన సావిత్రిబాయి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవలను అందించారని, పూలే దంపతులు ఆనాడే బాలికల కోసం విద్యాలయాన్ని స్థాపించి బాలికలు చదువుకోవాలని అవగాహన కల్పించారని గుర్తు చేశారు. సమాజానికి జ్యోతిబాపూలే అందించిన సేవలను ఆదర్శంగా తీసుకొని అంబేద్కర్ లాంటి వారు ముందుకు సాగారని అన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేశారని, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారని పేర్కొన్నారు. సమాజంలో అభివృద్ధి అనేక సంస్కరణలు తీసుకువచ్చి చరిత్రలో పూలే దంపతులు నిలిచారని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలను చేసిన మహనీయుల కృషి ఫలితంగానే మనం ఆ ఫలాలను పొందుతున్నామన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు హక్కులు కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టి అమలు చేస్తున్నామని అన్నారు. మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, హనుమకొండ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి లో పూలే జయంతి వేడుకలు





**సత్తుపల్లి/ఏప్రిల్11(జర్నలిస్ట్ వార్త):** దీన జనుల సముద్ధరణకు తన జీవితాన్ని అంకితం చేసిన మహాత్మ జ్యోతిరావు పూలె 198వ జయంతి వేడుకలను సత్తుపల్లిలోని విశ్వశాంతి పాఠశాలలో పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సృజన సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన పూలే జయంతి కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు పాఠశాల విద్యార్థులు, యాజమాన్యం పూలే చిత్రపటం వద్ద పుష్పాలను ఉంచి నివాళి ఘటించారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు పూలే దంపతులు తమ జీవితాలను అంకితం చేసారని సృజన నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ అన్నారు. ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధి కొరకు విద్యా సంస్థలను, వితంతువుల సంక్షేమం కొరకు ప్రత్యేక గృహాన్ని ఏర్పాటు చేసిన త్యాగధనుడు పూలే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మధుసూదన రాజు, పాఠశాల యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ళ సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర




**రాయపర్తి/ఏప్రిల్11(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కొలను పల్లి, ఆరెగూడెం, జయరాం తండా(కె) గ్రామాలలో జై బాపు,జై భీమ్ జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోలతో గ్రామాలలో పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతు కేంద్రంలో బిజెపి సర్కార్ నియంతృత్వ పోకడలను కొనసాగిస్తుందని అన్నారు. డీలిమిటేషన్ తో దక్షిణాదిలో ఎంపీ సీట్ల ప్రక్రియకు తెరలేపిందని అందుకే రాజ్యాంగం పరిరక్షణ యాత్రలో ప్రజలకు కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరిస్తున్నామని తెలిపారు. రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకుల సురేందర్ రావు, టి కృష్ణమాచార్యులు, మాచర్ల ప్రభాకర్,సమ్మయ్య,రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఉల్లెంగుల నర్సయ్య,ఎండీ ఉస్మాన్, పాల్వంచ కోటేశ్వర్, ఎండి అఫ్రోజ్, ఐరెడ్డి ఎల్లారెడ్డి, గజ్జి శ్రీనివాస్, సూదుల నిఖిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి

### -నర్సంపేట వైద్యాధికారి శ్రీదేవి



**చెన్నారావుపేట/ఏప్రిల్11(జర్నలిస్ట్ వార్త):**చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని నర్సంపేట వైద్యాధికారి శ్రీదేవి అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం 1లో ఆర్ బి ఎస్ కే వారి ఆధ్వర్యంలో ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైద్య అధికారి శ్రీదేవి మాట్లాడుతూ చిన్నపిల్లలను ఎలక్ట్రానిక్ వస్తువుల నుండి, సెల్ ఫోన్ల వాడకానికి దూరంగా ఉంచాలని వారు అన్నారు, పిల్లలకు ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా తినిపించాలని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జూలేక, అంగన్వాడి టీచర్ పి. విజయలక్ష్మి, తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు,పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేసవి కాలంలో ప్రజలను అప్రమత్తం చెయ్యాలి

### -వైద్యాధికారి డాక్టర్ సరోజ





**చెన్నారావుపేట/ఏప్రిల్11(జర్నలిస్ట్ వార్త):** వేసవి కాలంలో ఎండల తీవ్రత నుండి ప్రజల ఆరోగ్య సంరక్షణకు జాగ్రత్తలు పాటించే విధంగా వారిని అప్రమత్తం చేయాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు వేసవి కాలంలో వ్యవసాయ పనులు ఉదయం సాయంత్రం వేళల్లో చేసుకోవాలని సూచించారు. మధ్యాహ్న సమయంలో పనులు కానీ, ప్రయాణాలు కానీ చేయకూడదన్నారు. కూల్ డ్రింక్స్ తగకూడదని, మసాలాలతో కూడిన ఆహారం తినకూడదని అన్నారు. మంచి నీళ్ళు కూడా ఎక్కువగా తాగాలని సూచించారు. కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ ద్రావణం తాగాలని సూచించారు. ఆరోగ్య ఉప కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆశా కార్యకర్తలు గ్రామంలో సందర్శించినప్పుడు అవసరం ఉన్న వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు ఫీల్డ్ సహాయకులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచి కూలీలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భద్రయ్య, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంధకార సమాజానికి వెలుగుని చూపిన సామాజిక వేత్త మహాత్మ జ్యోతిరావు పూలే

### -సిపిఎం పార్టీ మండల నాయకులు జన్ను రమేష్



**చెన్నారావుపేట/ఏప్రిల్11(జర్నలిస్ట్ వార్త):** అంధకార సమాజానికి వెలుగుని చూపిన సామాజిక వేత్త మహాత్మ జ్యోతిరావు పూలే అని సిపిఎం పార్టీ మండల నాయకులు జన్ను రమేష్ అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జాగృతి విద్యానికేతన్ స్కూల్లో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ మండల నాయకుడు జన్ను రమేష్ మాట్లాడుతూ అంధకార సమాజానికి వెలుగు చూపిన సామాజికవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడి సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన మహానేత మహాత్మ జ్యోతిరావు పూలే అని, సామాజికవేత్త గా సంఘ సేవకుడు గా విద్యాసంస్థలను స్థాపించి భవిష్యత్తు తరానికి ఆదర్శంగా నిలిచారు. ఇలాంటి మహనీయుల జయంతులు వర్ధంతిలు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీచర్స్ దేవి, శిరీష , కవిత, రేణుక, రాధిక, సృజన తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వాదించిన ఎర్రబెల్లి



**రాయపర్తి/ఏప్రిల్11(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండలం పానీష్ తండా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య లక్ష్మీపతి కుమారుడు రవీంద్ర నాయక్ సంధ్య, మొరిపిరాల గ్రామానికి చెందిన యూత్ నాయకులు దొమ్మటి వెంకటేష్ సోదరి శ్వేత - వినయ్ కుమార్,కాట్రపల్లి గ్రామానికి చెందిన కందుకూరి యాదగిరి కుమారుని వివాహ వేడుకలో శుక్రవారం మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, రాయపర్తి పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్ర రెడ్డి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్ గౌడ్, ఎలమంచి శ్రీనివాసరెడ్డి, భూక్య బద్రు నాయక్, సాయి గౌడ్, అని రెడ్డి యాకోబ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొర్రీలు లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలి

### -కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన రెడ్డి





**తల్లాడ/ఏప్రిల్11(జర్నలిస్ట్ వార్త):** రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొర్రీలు లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలని కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన రెడ్డి అన్నారు.భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ,పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రైతుల వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఖమ్మం జిల్లాలోని పలు వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు , ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు సారధ్యంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూధన రెడ్డి ,తల్లాడ మండలంలోని తల్లాడ వరి కొనుగోలు కేంద్రాన్ని దర్శించి రైతుల బాగోగులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో వరి ధాన్యం ఎక్కడకక్కడే కుప్పలు రాసులుగా జిల్లా వ్యాప్తంగా కనపడుతున్నాయని అన్నారు. ప్రభుత్వం చెప్పినట్లుగా కొనుగోలు ఏమో మాత్రం చేయడం లేదని ధాన్యం ఎక్కడకక్కడే రాశులు పేరుకొని పోయాయని కొనుగోలు కాకా రైతులు కల్లాలలోనే ఎండ వేడిమికి కొట్టుమిట్టాడుతూ పడిగాపులు కాస్తున్నారని రైతులవ్యధ వర్ణనాతీతంగా ఉందన్నారు తల్లాడ లో పరిస్థితి మరీదమనేయంగా ఉందని అన్నారు తల్లాడ కేంద్రములో పలు రైతులతో మాట్లాడినారు గత 18 రోజుల నుంచి రైతులు ఎండబోస్తూ తేమశాతం 10 లోపు ఉన్నప్పటికీ కూడా తాలుపేరుతో కొర్రీలు చెబుతూ కంటా వేయుటలేదని రైతులు తెలిపారు ఈ విషయాన్ని తహసిల్దారు తోనూ సొసైటీ సీఈఓ తోను మాట్లాడి తక్షణమే ఈ ధాన్యాన్ని కాటాలు వేయించాలని తెలిపారు. రైతులు ఇన్ని రోజులు కల్లాలలో పడిగా పలు కాస్తుంటే ఈ ప్రభుత్వానికి కనబడటం లేదా అని ప్రశ్నించారు ఒకపక్క ప్రకృతి కూడా కరుణించకుండా రోజువారి వడగండ్ల వానతో రైతు నెత్తిన పిడుగు పడుతుంటే కనీసం కల్లాలలో ధాన్యాన్ని కప్పుకోవడానికి పట్టాలు ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు ఈ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి రైతుల ధాన్యాన్ని కొనలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కొర్రీలు లేకుండా ప్రతి గింజను కూడా కొనుగోలు చేయాలని అన్ని రకాల వడ్లకు బోనస్ 500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు లేనిపక్షంలో ప్రతి గింజ కొనే అంతవరకు రైతుల పక్షాన కిసాన్ మోర్చా ఉండి పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నామని అన్నారు ఈ పర్యటన కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ కిసాన్ మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ కిసాన్ మోర్చా ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్ మందడపు సుబ్బారావు రవీందర్ తల్లాడ మండల అధ్యక్షుడు చల్ల నాగులు నాయకులు ఆపతి వెంకటరామారావు తేజావత్ బాలాజీ నాయక్ గాధ కృష్ణారావు పులి వెంకటేశ్వరరావు పెరిక కిరణ్ చల్లానరేష్ తమ్మిశెట్టి కృష్ణ సమ్మెట రాంబాబు రాయల రమేష్ ఉదగిరి రామారావు సంగీతం సాయి చంద్ వేము అశోక్ పలువురు రైతులు చల్ల లక్ష్మయ్య తమ్మిశెట్టి తిరుపతిరావు చల్ల ధనమ్మ మద్రి శ్రీను ఈలప్రోలుమంగయ్య బానోతు సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ నూతన భవనానికి భూమిపూజ

### - వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**హనుమకొండ/ఏప్రిల్ 11(జర్నలిస్ట్ వార్త):**

నూతన పాలిటెక్నిక్ భవనానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 28 కోట్ల నిధులు మంజూరి చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎం.పి. కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో సాంకేతిక విద్యాభివృద్ధికి పునాదులు వేసింది, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ హయంలో 1955వ, సంవత్సరంలో వరంగల్ పట్టణ నడిబోడ్డులో సాంకేతిక విద్యాలయం వరంగల్ పాలిటెక్నిక్ కాలేజి ఏర్పాటు చేశారని అన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సాంకేతిక విద్యా శాఖా మంత్రిగా ఉన్న జిల్లాకు చెందినా హయగ్రీవ చారి ఈ కళాశాలను ఎంతో అభివృద్ధి చేసారని చెప్పారు. జూనియర్ టెక్నికల్ (జేటిఎం) స్థాయి నుండి డిప్లొమా పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ విద్యను అందించే స్థాయికి ఎదిగిన వరంగల్ పాలిటెక్నిక్ లో విద్యను అభ్యసించిన వారు అంతర్జాతీయంగా, దేశ వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా అత్యున్నత శిఖరాలను అధిరోహించి, ఉన్నత స్థానాలలో స్థిరపడి ఉన్నారని తెలిపారు. నేటికి 70 సంవత్సరాల సుధీర్ఘ చరిత్ర కలిగిన వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 2014 తెలంగాణ ఆవిర్భావం నాటికి అత్యంత శిథిలావస్థకు చేరుకొని ప్రమాద భరితంగా మారిందన్నారు. ఆ సందర్భంలో ఆ నాటి విద్యార్థి నాయకులు, విద్యార్థులు సంభందిత సాంకేతిక విద్యాశాఖ ఉన్నతాదికారుల దృష్టికి, వరంగల్ జిల్లా యంత్రాంగం దృష్టికి, ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి అనేక సార్లు సమస్యను



తెలియజేసినప్పటికీ ప్రయోజనం లేకపోయిందన్నారు. ఆనాటి విద్యార్థి నాయకుడు మేకల అక్షయ్ కుమార్ నేతృత్వంలో విద్యార్థులు అనేక మార్లు ధర్నాలు నిరాహార దీక్షలు, తరగతుల బహిష్కరన చేసిన ఆనాటి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం పట్టించుకోలేదు, నిధులు మంజూరు చేయలేదన్నారు. ఆయన శాసనసభ్యులుగా ఎన్నికయ్యాక కళాశాల పూర్వ విద్యార్థులు ప్రిన్సిపాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ.వి. శ్రీనివాస్ రావు ఆధ్యవర్యంలో విద్యార్థి నాయకులు వచ్చి కలవడంతో కళాశాల నూతన భవనానికి నిధులు కావాలని లేఖ రాయడం జరిగిందన్నారు. గత దశాబ్ద కాలంగా పరిష్కారం కాకుండా ఉన్న ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 28 కోట్ల నిధులను పాలిటెక్నిక్ భవనానికి విడుదల చేయడం జరిగిందన్నారు. అతి త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, కళాశాల నూతన భావన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, భవిష్యత్తు తరాల విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ కానుకగా అందిస్తామని పేర్కొన్నారు. వరంగల్ పట్టణ నడిబొడ్డున ఉన్న ఈ కళాశాల అతిత్వరలోనే రాబోవు విద్యా సంవత్సరాల్లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల స్థాయికి ఎదిగేళా తీర్చి దిద్దుతామని ఎమ్మెల్యే నాయిని హామీ ఇచ్చారు.

**వరంగల్ ఎం.పి. కడియం కావ్య**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత దశాబకాలం పాటు పాలించిన గత ప్రభుత్వ హయంలో సాంకేతిక విద్యా శాఖ పరిధిలో వరంగల్ ప్రభుత్వ మహిళా వృత్తి విద్యా కళాశాలను మూసివేయడం జరిగిందని వరంగల్ ఎం.పి. కడియం కావ్య తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ప్రభుత్వ ఇంజనీరింగ్ విద్యను అందించడమే కాకుండా, ప్రభుత్వ జాబ్ క్యాలెండర్ ద్వారా, స్వయం ఉపాధి పథకాల ద్వారా వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఎల్లా వేళల కృషి చేస్తోందని అన్నారు.

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**

గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధిని పేడ చెవిన పెట్టిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు అన్నారు. వారు కేవలం తమ అభివృద్ధిని మెరుగు పరచుకోవడం తప్ప నగర అభివృద్ధి కోసం చేసింది శూన్యమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి లభిస్తోందని, కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివ్రుద్ధి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్, డాక్టర్ రామ్ ప్రసాద్, కళాశాల పూర్వ విద్యార్థి సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ.వి. శ్రీనివాస్ రావు, మేకల అక్షయ్ కుమార్, శ్రీ విద్య, కుమ్మరి వేణు, బానోత్ వెంకన్న, రవితేజ, కుమార్, దయాకర్, శ్రీలేఖ, కళాశాల గత ప్రిన్సిపాల్ రామనారాయణ, వెంకట నారాయణ, బోధనా సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులూ వేముల శ్రీనివాస్ బంక సరళ, రహీమున్నిసా బేగం, అంబేద్కర్ రాజు తాళ్ళపల్లి మేరి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలుగా మారిన ఉద్యమకారులు

**రాయపర్తి/ఏప్రిల్11(జర్నలిస్ట్ వార్త):**సుదీర్ఘ కాలం పాటు ప్రజా ఉద్యమాల్లో క్రియాశీలకంగా పని చేసిన మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన పలువురు ఉద్యమకారులు కాంగ్రెస్ ప్రభుత్వ పుణ్యమాని ఉపాధి కూలీలుగా మారిపోయారు.వివరాల్లోకి వెళితే సన్నూరు గ్రామానికి చెందిన ఆబోతు మల్లేశం చిన్నతనం నుండే విప్లవ, అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తి కావడంతో ఎంసిపిఐ (యూ) పార్టీలో మండల నాయకుడిగా సేవలందిస్తూ ఉమ్మడి సన్నూరు గ్రామానికి ఐదేళ్లపాటు కమ్యూనిస్టు పార్టీ పక్షాన ఎంపీటీసీగా గెలుపొంది సేవలందించారు. ఇదే గ్రామానికి చెందిన సుధగాని వెంకటేశ్వర్లు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా



పురుడు పోసుకున్న తెలంగాణ రాష్ట్ర సమితిలో ఆవిర్భావం నుండి క్రియాశీల నాయకుడిగా పని చేస్తున్నారు. మరో ఉద్యమకారుడైన మడిపెద్ద యాకయ్య సుదీర్ఘకాలంగా ఎంసిపీఐ(యూ) మండల స్థాయి నాయకుడిగా పార్టీకి సేవలు అందిస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో రాష్ట్రంలో మార్పు కావాలనే తలంపుతో కాంగ్రెస్ పార్టీలో చేరి పాలకుర్తి లో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేశారు. కాలక్రమంలో ఈ ఉద్యమకారులను పార్టీలోని వర్గాలు, నాయకుల మధ్య సమన్వయ లేని కారణంగా ఎవరూ పట్టించుకోకపోవడంతో నిత్యం ఉపాధి హామీ కూలీలుగా పని చేసుకుంటున్న దృశ్యం కెమెరాకు చిక్కింది. కాంగ్రెస్ పరిపాలనలో సమృద్ధిగా సాగు జలాలు రాక, అప్రకటిత విద్యుత్ కోతల కారణంగా సాగు చేస్తున్న పంటలు చేతికొచ్చే పరిస్థితులు లేకపోవడంతో తామే కరువు పని కార్మికులుగా మారిపోయామని వాపోతున్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలి





**ధర్మసాగర్ /ఏప్రిల్11 (జర్నలిస్ట్ వార్త )** జ్యోతిరావు పూలే ఆశ సాధన కోసం కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు హనుమకొండ జిల్లా ఎంఎస్పి అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ లు అన్నారు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు హనుమకొండ జిల్లా ఎంఎస్పి అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ లు మాట్లాడుతూ మహనీయులు జ్యోతిరావు పూలే అంటరానితనం,, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు, మహిళోద్ధరణకు,సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక గీటురాయి,దీటురాయి. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, అన్ని మతాలు కులాల ప్రజలు సామాజిక సంస్కరణ ఉద్యమంలో చేరవచ్చునని సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. తన సతీమణి సావిత్రిబాయి పూలే కు విద్యపట్ల ఉన్నటువంటి శ్రద్ధను గ్రహించి ప్రోత్సహించిన వ్యక్తి,విద్యను సమర్ధించిన మొదటి సంస్కర్త కూడా అతని ప్రోత్సాహంతోనే సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా ఆదర్శప్రాయంగా నిలిచిందని చెప్పారు. బాలికల కోసం పూణే లో వీరు పాఠశాలను కూడా ప్రారంభించారు, వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. విద్య యొక్క విశ్వీకరణను సమర్ధించిన మొదటి సంస్కర్త కూడా ఈయనే ఇలాంటి మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి చిలుక రాజు, వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు, ఎమ్మ ర్పి స్ మండల నాయకులు బొడ్డు ప్రణయ్ నక్క రమేష్, రీపిక మహేష్, బొడ్డు శ్రవణ్ కుమార్, చిలుక సోమన్న, బొడ్డు జానీ, నాగచైతన్య, హర్షవర్ధన్, మని కృష్ణ, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ఇంట్లో భోజనం చేసిన ఎంఎల్ఏ డాక్టర్ మట్టా దంపతులు





**సత్తుపల్లి/ఏప్రిల్ 11(జర్నలిస్టు వార్త):** సత్తుపల్లి పట్టణం1 వ వార్డ్ గుడిపాడు రోడ్ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ సన్న బియ్యం పతకం అందిచడంతో శుక్రవారం ఆదివాసీ సోదరుడు గంటా విష్ణు,వీరాస్వామి నివాసం లో గుడిపాడు రోడ్ ఆదివాసీ కుటుంబ సభ్యులు తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యం అందించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ కౌన్సిలర్స్ పద్మ జ్యోతి, కంటే నాగలక్ష్మి, నాగుల్ మీరా, దూదిపాల రాంబాబు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణారావు, కమల్ పాషా, కొల్లి నరసింహ రావు, పూచి గోవర్ధన్, పూచి ఏశోద, వీరాస్వామి, జొన్నలగడ్డ కృష్ణ వంశీ,సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### - నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు.



**రాయపర్తి/ఏప్రిల్11(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కోలనుపల్లి గ్రామంలో సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుని ఆశాయలను కొనసాగిస్తాం అని,పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని అన్నారు. పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆకుల సురేందర్ రావు, టి కృష్ణమాచార్యులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మర కళ్యాణ్, మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, గారే బిక్షపతి, ఎస్కే రఫిక్,పీరని ప్రవీణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి రావు పులే 199వ, జయంతి



**వరంగల్/ఏప్రిల్ 11(జర్నలిస్ట్ వార్త):** మహాత్మా జ్యోతి రావు పులే 199వ, జయంతి సందర్భంగా అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ లతో కలిసి కుడా చైర్మన్ ఇనుగాల రామ్ రెడ్డి వరంగల్ ములుగు రోడ్డులోని విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, ప్రావీణ్య, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తదితరులు పాల్గొన్నారు. **కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...:** మహాత్మా జ్యోతి రావు పులే199వ, జయంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గార్లతో కలిసి వారి చిత్ర పటానికి నివాళులు అర్పించారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన



**పర్వతగిరి/ఏప్రిల్ 11(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలం జమాల్ పురం గ్రామంలో ఉపాధి హామీ లో జరుగుతున్న వరద నివారణ మట్టి కట్ట పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాలోతు శంకర్ నాయక్ శుక్రవారం పరిశీలించారు. ఈ ఏప్రిల్ నుండి వేతనం రూ.307 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కూలీలు కొలతల ప్రకారం పని చేసి రూ.307 పొందాలని సూచించారు. పనులలో బాగంగా సహజ వనరుల అభివృద్ధి, నీటి నిల్వ, సంరక్షణ, భూమి అభివృద్ధి పనులు, వ్యక్తిగత అభివృద్ధి పనులలో పశువుల పాక, గొర్రెల షెడ్, నాటు కోళ్ల పెంపకం, పండ్ల తోటల పెంపకం, అజోల్లా యూనిట్ ఏర్పాటు, నాడిప్ కంపోస్ట్ పిట్ తదితర పనులు చేపట్టవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పాక శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు దివ్య, పాషా, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## 2007 చట్టం అమలు ద్వారా
# వృద్ధులలో భరోసా కల్పించాలి

### - సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్



**హనుమకొండ/ఏప్రిల్ 11(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ని శుక్రవారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గోపాలపురం హనుమకొండ ప్రతినిధి వర్గం కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి, వినతి పత్రం సమర్పించారు. సీనియర్ సిటిజన్స్ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, పరిష్కార చట్టం అమలుకు కృషి చేయాలని వినతి ద్వారా కోరారు. 2007 తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం నియమావళి 2011 సమర్థవంతముగా అమలుకు కమిషనరేట్ పరిధిలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు, వివిధ హోదాలో ఉన్న అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలన్నారు. రెండవ అంశం కమిషనరేట్ లో వృద్ధుల విభాగమును ఏర్పాటు చేయాలని కోరారు. మూడవ అంశం ప్రతి పోలీస్ స్టేషన్ లో వృద్ధ మిత్ర, వృద్ధుల స్వచ్ఛంద కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ద్వారా పోలీస్ స్టేషన్ పరిధిలోని వృద్ధుల సమస్యలు వాళ్ల స్థితిగతులను అధ్యయనం జరుగుతుందన్నారు. స్టేషన్ పరిధిలోని వృద్ధుల యొక్క సమాచారం సేకరించి, వారి నుంచి వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వడం, ఫిర్యాదులను కౌన్సిలింగ్ వృద్ధ మిత్ర కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. తద్వారా వృద్ధులలో భరోసా, మనోధైర్యాన్ని కల్పించే అంశాలపై వివరించారు. వారి పిర్యాదు మేరకు స్పందించిన కమిషనర్ సంబంధిత అధికారులతో ఫిర్యాదుపై తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గోపాలపురం ప్రతినిధి వర్గం తదితరులు పాల్గొన్నారు.

# బొంపెల్లి రంగారావు కన్నుమూత

### - పాడె మోసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు






**పర్వతగిరి/ఏప్రిల్ 11(జర్నలిస్ట్ వార్త):** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిల గురువు బొంపల్లి రంగారావు శుక్రవారం కన్నుమూశారు. ఇరువురికి ఓనమాలు నేర్పిన రంగారావు రిటైర్మెంట్ అనంతరం పర్వతగిరి మండల కేంద్రంలోని తన ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో వయో భారం రీత్యా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆయన ఇంటికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రంగారావు అంత్యక్రియల్లో పాల్గొని పాడేమోశారు.

## విద్యార్థినిని చితకబాదిన టీచర్



**పర్వతగిరి/ఏప్రిల్ 11(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని లయోలా పాఠశాలలో ఎల్కేజీ చదువుతున్న లిప్సిక అనే విద్యార్థినిని పాఠశాల టీచర్ చితకబాదిన పర్వతగిరి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. శుక్రవారం విద్యార్థిని తల్లిదండ్రులు రూపాని సాయికుమార్-వర్షినిలు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థినిని పాఠశాల టీచర్ రమాదేవి ఇష్టానుసారంగా కర్రతో చితక బాదినట్లు తెలిపారు. విద్యార్థిని పాఠశాల ముగిసిన తర్వాత ఇంటికి వచ్చి తల్లిదండ్రులకు విషయం తెలిపింది. దీంతో తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ చంపకవల్లిని ప్రశ్నించారు. విద్యార్థిని కొట్టిన విషయం ఆలస్యంగా తనకు తెలిసిందని, శనివారం ఉదయం టీచర్ తో మాట్లాడుతానని చెప్పినట్లు తెలిపారు. కాగా, ఈ విషయం మండల కేంద్రంలో కలకలం రేపింది.

# పిర్యాదుల కోసం కంట్రోల్ రూం ఏర్పాటు



**హనుమకొండ/ఏప్రిల్ 11(జర్నలిస్ట్ వార్త):** ధాన్యం కొనుగోళ్లలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమును జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లుకు చేరేవరకు పర్యవేక్షణపై ఫిర్యాదుల పరిష్కారానికి కంట్రోల్ రూమును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 8:00 నుండి రాత్రి 8:00 వరకు పనిచేసేలా అధికారులకు విధులు కేటాయించినట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు, లారీలు, గొనె సంచులు, కొనుగోళ్ల ప్రక్రియ మానిటరింగ్ మొదలగు సమస్యల పరిష్కారానికి ఫోన్ నెంబర్ 7330751364 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల సంస్థ, జిల్లా గ్రామీణ అధికారి, డిప్యూటీ తహశీల్దార్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభ కోసం హైకోర్టుకు బీఆర్ఎస్...

## విచారణ ఈ నెల 17కు వాయిదా

**వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ సభకు పోలీసులు అనుమతి నిరాకరణ**

**సభకు అనుమతి ఇచ్చేలా ఆదేశించాలంటూ బీఆర్ఎస్ నేతల పిటిషన్**

**17వ తేదీ నాటికి కౌంటర్ దాఖలు చేయాలన్న హైకోర్టు**



,హైదరాబాద్,ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహణకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, ఆ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారణను ఈ నెల 17వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది. సభకు అనుమతిచ్చేలా పోలీసులను ఆదేశించాలని బీఆర్ఎస్ నేతలు తమ పిటిషన్‌లో కోరారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సభ నిర్వహిస్తామని బీఆర్ఎస్ పార్టీ న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శి, వరంగల్ పోలీస్ కమిషనర్, కాజీపేట ఏసీపీలను బీఆర్ఎస్ ప్రతివాదులుగా చేర్చింది. హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయడానికి హోంశాఖ తరఫున ఈ నెల 21వ తేదీ వరకు సమయం కోరారు. అయితే, సభకు ఏర్పాట్లు చేసుకోవలసి ఉన్నందున ఈ నెల 17వ తేదీ నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

## ఆడవాళ్ల వ్యక్తిత్వ హననం చేస్తే

# అదే వారికి చివరి రోజు

**సీఎం చంద్రబాబు**

**తప్పులు చేసే వారి పట్ల చండశాసనుడిగా ఉంటానని స్పష్టీకరణ**

**ఆడపిల్లల క్యారెక్టర్ గురించి చెడుగా మాట్లాడడమేంటని ఆగ్రహం**

**బిసిల అభ్యున్నతికి అందరం కృషి చేస్తున్నాం**

**టిడిపికి ముందునుంచీ బిసిల వెన్నుదన్ను**

**అగరిపిల్ల వడ్లమాఉలో బిసిలతో ప్రజావేదిక**

**పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు**

**కులవృత్తుల వారికి అండగా నిలిచామన్న సిఎం చంద్రబాబు**



ఏలూరు ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త):
సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తే అదే వారికి చివరి రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఘాటుగా హెచ్చరించారు. ఏలూరు జిల్లా పర్యటనలో ఆయన మాట్లాడుతూ, తప్పులు చేసే వారి పట్ల చండశాసనుడిగా ఉంటానని స్పష్టం చేశారు వైసీపీ హయాంలో రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదని, ఇప్పుడు తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని అన్నారు. వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకున్న నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.
నాడు అసెంబ్లీలో తనను బూతులు తిట్టారని చంద్రబాబు వెల్లడించారు. అది కౌరవ సభ అని, గౌరవ సభగా మారాకే మళ్లీ సీఎంగా అసెంబ్లీలో అడుగుపెడతానని చెప్పానని గుర్తు చేసుకున్నారు. ఆడపిల్లల వ్యక్తిత్వాల గురించి చెడుగా మాట్లాడితే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు.
త్వరలో బీసీ సంరక్షణ చట్టం తీసుకువస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. మహాత్మా జ్యోతి రావు పూలే గారి స్ఫూర్తితో ఈచట్టం తెస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వచ్చాకే వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగిందిన అన్నారు.
బీసీలకు ఉద్యోగాల్లో 33 శాతం, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించామని చెప్పారు. జిల్లాల వారీగా బీసీ భవన్ ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. బీసీ వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యత అని చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధాని అమరావతిలో బీసీ విద్యార్థుల కోసం సివిల్స్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు ఇస్తున్నామని, ఈ ఏడాది లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యమని చంద్రబాబు వెల్లడించారు. త్వరలోనే అందరికీ తల్లికి వందనం అందిస్తామని చెప్పారు. ముఖ్యంగా, రాష్ట్ర రైతాంగానికి అండగా ఉంటామని, లాభదాయకమైన వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తామని తెలిపారు. మే నెల నుంచి రైతులకు విడతల వారీగా రూ.20 వేలు అందజేస్తామని వివరించారు. కోర్టు సమస్యలు పరిష్కరించి త్వరలోనే చింతలపూడి ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. పీ-4తో సరికొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టామని చంద్రబాబు తెలిపారు. సంపద అనేది ఒకరికే పరిమితం కాకూడదని అభిప్రాయపడ్డారు. 10 మంది సంపన్నులు 20 మంది పేదలకు చేయూతనివ్వాలన్నదే తమ అభిమతం అని వివరించారు. ఆగిరిపల్లిలో 206 పేద కుటుంబాలను గుర్తించామని, అర్హులందరికీ స్థలం ఇచ్చి ఇల్లు కట్టాకే మళ్లీ ఓట్లు అడుగుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అనువుగాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చిందని విమర్శించారు.

# గోవధ శాలగా మారిన ఎస్వీ గోశాల

**ఈ పాపం టిటిడితో పాటు కూటమి ప్రభుత్వానిదే -మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి విమర్శలు**



తిరుపతి ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త):
ఎస్వీ గోశాల గోవధ శాలగా మారింది.. ఇది సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన పాపమే అంటూ టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుపతిలోమీడియాతో మాట్లాడిన ఆయన.. గోవులు దేవుళ్లతో సమానం.. టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ గోశాలలో గోవులు దారుణంగా చనిపోతున్నాయి.. వెంకటేశ్వర స్వామికి ప్రీతికరమైనది గోమాత.. హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయం అంటున్న ఎన్డీఏ ప్రభుత్వంలో వందకు పైగా గోవులు చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.. టిటిడి అధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ గోశాలలో గత మూడు నెలలుగా వందకుపైగా ఆవులు చనిపోతున్నా.. పట్టించుకోకుండా ఉన్నారు.. ఎస్వీ గోశాలలో గోవులను దుస్థితి దారుణంగా ఉంది. వందకు పైగా ఆవులు చనిపోయాయి.. ఆ లెక్కలు, ఆవుల మృతి బయటకు రాకుండా చూశారు.. కనీసం పోస్టు మార్టం లేకుండా గుట్టుచప్పుడు కాకుండా తరలించారు. ఈ మహాపాపం టిటిడిది, ప్రభుత్వానిది కాదా అని నిలదీశారు. గోశాలపై పర్యవేక్షణలో అధికారి లేకపోవడం తోనే ఈ దుస్థితికి కారణం అన్నారు కరుణాకర్‌రెడ్డి.. గోవుల మరణాలపై విచారణ జరిపించాలని డిమాండ్
చేసిన ఆయన.. ఎస్వీ గోశాల నుండి తిరుమలకు పాలు వెళ్తాయి.. స్వామి వారికి నైవేద్యంగా వెన్న ఇక్కడ నుండి ఇస్తారు.. వైసీపీ పాలనలో గుజరాత్, రాజస్థాన్ సహా ఇతర రాష్ట్రాల నుండి ఆవులను తీసుకోచ్చి స్వామి వారి సేవలు అందించాం.. 580 ఆవులను మా ప్రభుత్వంలో తీసుకొచ్చాం... వైసిపి పాలనలో 1500 లీటర్ల పాలు తిరుమలకు రోజు అందించాం.. ఇప్పుడు కూటమీ ప్రభుత్వం ఐదు వందల లీటర్ల పాలు తిరుమలకు వెళ్లడం లేదని విమర్శించారు.. అయితే, పవన్ కల్యాణ్, చంద్రబాబు.. జగన్ పై అసత్య ప్రచారం చేశారు.. కానీ, హిందు ధర్మాన్ని కాపాడింది జగన్.. కూటమీ ప్రభుత్వం టిటిడి ఎస్వీ గోశాలనే రక్షించలేకపోయారు.. అక్కడి అధికారుల నిర్లక్ష్యంతోనే గోవులను చనిపోయాయి... ఇప్పటి వరకు టీ-టీ-డీ జేఈవో, సీవీ ఎస్వీ సహా ఇతర అధికారులను నియమించలేదు... తొక్కిసలాట ఘటనలో ఏమాత్రం సంబంధం లేని ఎస్వీ గోశాల డైరెక్టర్ హరినాథ్ రెడ్డి కావాలనే సస్పెండ్ చేసి.. ఇప్పుడు గోవుల మృతికి చంద్రబాబు కారణం అయ్యారని దుయ్యబట్టారు..

## అత్య ప్రచారాలుగా కొట్టి పారేసిన టిటిడి

**గోశాల గోవుల మృతి ఆరోపణలు సత్యదూరం**

తిరుమల,,ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త): గోశాలలో ఇటీవల గోవులు మృతి చెందాయంటూ కొద్దిమంది సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారం వాస్తవం కాదని టిటిడి ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. మృతి చెందిన గోవుల ఫొటోలు అంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న ఫొటోలు అసలు గోశాలకు సంబంధించినవి కావు, దురుద్దేశంతో కొద్ది మంది మృతి చెందిన గోవుల ఫొటోలను టిటిడి గోశాలలో మృతి చెందినవిగా చూపించి.. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేస్తున్న ప్రచారం అని కొట్టిపారేసింది.. గోవుల చనిపోయా యంటూ చేస్తున్న ప్రచారాన్ని ఖండించిన టిటిడి, ఇలాంటి అవాస్తవ ప్రచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది.. టిటిడి ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే ఈ ప్రకటన విడుదల చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానం నకు చెందిన గోశాలలో గోవులు మృతిచెందాయంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఇక, ఈ వ్యవహారంపై టిటిడి మాజీ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత భూమన కరుణాకర్‌రెడ్డి.. ఆరోపణలు గుప్పించారు.. హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయం అంటున్న ఎన్డీఏ ప్రభుత్వంలో వందకు పైగా గోవులు చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన.. స్వీ గోశాలలో గత మూడు నెలలుగా వందకుపైగా ఆవులు చనిపోతున్నా.. పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.. అయితే, ఎస్వీ గోశాలలో గోవులు మృతిచెందాయంటూ జరుగుతోన్న ప్రచారంపై స్పందించిన టిటిడి గోశాలలో గోవులు మృతి చెందాయంటూ వస్తున్న వార్తలు అవాస్తవం అని కొట్టిపారేసింది..

**భారత్,చైనా సుంకాల గొడవ**

## భారత్ అప్రమత్తంగానే ఉందన్న జైశంకర్



న్యూఢిలీ ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త): అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతుంది. దీంతో ప్రపంచం తీవ్ర గందరగోళానికి గురైతుంది. ఇక, ఈ వివాదంపై న్యూఢిల్లీలో జరిగిన కార్నెగీ ఇండియా గ్లోబల్ టెక్నాలజీ సమ్మిట్‌లో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ.. భారతదేశం తన ప్రయోజనాలను కాపాడుకోవడానికి సిద్ధంగా ఉందని అన్నారు. రెండు అతి పెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య పరంగా నువ్వానేనా అన్నట్లుగా సుంకాల యుద్ధం సాగుతోందన్నారు. జనవరి 20వ తేదీన డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగాఅధికారం చేపట్టిన వెంటనే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం వాషింగ్టన్‌తో చర్చలను వేగవంతం చేశామని కేంద్రమంత్రి జైశంకర్ అన్నారు. కానీ, ట్రంప్ తన మొదటి పదవీకాలం సమయంలో వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చక పోవడంతో ఇండో- అమెరికా వాణిజ్య విధానంపై తీవ్రమవుతున్న అనిశ్చితి నెలకొందన్నారు. కాగా, ఇప్పుడు మాత్రం ఆ ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ప్రయత్నిస్తోందని తేల్చి చెప్పారు. అయితే, ప్రస్తుతం అమెరికాలో ఆందోళనకర వాతావరణం నెలకొనడంతో.. చర్చల్లో వేగం తగ్గిపోయిందన్నారు. అయితే, యుఎస్-చైనా మధ్య సంబంధాలు చాలా భిన్నంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఇక, 1947లో భారత్ కి స్వాతంత్యం÷-ర వచ్చిన తర్వాత అమెరికా- చైనా మధ్య తీవ్రమైన పోటీ- ఉండేది.. ఆ పోటీ-లో మేము చిక్కుకు పోయామన్నారు.. కాగా, ఇరు దేశాల మధ్య కొనసాగుతున్నది వాణిజ్యం, రాజకీయం, రక్షణ సమస్య కాదు.. ఇది చాలా సున్నితమైన అంశమని భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ వెల్లడించారు.

## మాతృభాషకు విద్యార్థులను దూరం చేయొద్దు

**ఎక్స్‌లో పోస్ట్ చేసిన వెంకయ్యనాయుడు**



,హైదరాబాద్,ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త): తెలంగాణలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ద్వితీయ భాషగా సంస్కృతం అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వచ్చిన వార్తలు విని విచారించానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. మార్కుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంటే మాత్రం పునరాలోచన చేయాలని కోరారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు.విద్యార్థులను మన మాతృభాషకు దూరం చేయడం మంచిది కాదు. సంస్కృతాన్ని బోధించడంలో తప్పు లేదు.. అదే సమయంలో మనదైన సంస్కృతిని అందిపుచ్చుకునే దిశగా అమ్మ భాష ఆలంబనగా నిలుస్తుంది. అందుకే జాతీయ విద్యావిధానం - 2020 సైతం దానికి ప్రాధాన్యత ఇచ్చింది. ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకుని, విద్యార్థులను మాతృభాషకు మరింత చేరువ చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆకాంక్షిస్తున్నానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

## మంగళగిరిలో తొలి ప్రభుత్వ లీప్ పాఠశాల

**అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు**

**ఇళ్ల పట్టాల పంపిణీలో నారా లోకేశ్ వెల్లడి**



అమరావతిఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త): లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ పేరిట నూతన విద్యా విధానానికి శ్రీకారం చుడుతున్నామని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో తొలి ప్రభుత్వ లీప్ పాఠశాలను మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని ఓ క్రమపద్ధతిలో నెరవేరుస్తోందని అన్నారు. ఇచ్చిన ప్రతీ హామీ నిలబెట్టుకుంటామని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. మంగళగిరికి మంజూరైన ఆంధప్రదేశ్‌లో తొలి వందపడకల ప్రభుత్వ ఆస్పత్రికి 13వ తేదీన శంకుస్థాపన చేస్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ప్రతిపక్షంలో ఉండగానే మంగళగిరి కోసం సొంత ఖర్చులతో 26 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే... అధికారంలో ఉండగా ఇంకెంత చేయగలనో ఆలోచించాలని అన్నారు. మంగళగిరిలో పోటీ చేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం తన జీవితాన్నే మార్చేసిందని చెప్పారు. మంగళగిరిలో నాల్గో రోజు 'మన ఇల్లు-మన లోకేష్' కార్యక్రమం చేపట్టారు. పేదలకు మంత్రి నారా లోకేష్ శాశ్వత ఇంటి పట్టాలు అందజేస్తున్నారు. రత్నాల చెరువుకు చెందిన 600 మందికి, తాడేపల్లిలోని మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు. మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలను మంత్రి నారా లోకేష్ పంపిణీ చేశారు.

## నేడుహనుమాన్ జయంతి



జగిత్యాల,ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త): శ్రీ రాముని భక్తుడైన హనుమంతుడిని పూజిస్తూ హనుమాన్ జయంతి వేడుకలను జరుపుకుంటారు. హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండగలలో ఒకటి ఇది.ఏప్రిల్ 12వ తేదీ శనివారం హనుమాన్ జయంతిని ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడానికి భక్తులు సిద్ధం అవుతున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కొండట్టులో హనుమజ్జయంతిని ఘనంగా నిర్వహిస్తారు. దీక్షాపరులు ఇప్పటికే కొండట్టుకు చేరుకున్నారు. ఈ రోజు తన అసమానమైన శారీరక బలం, అచంచలమైన భక్తి , నిస్వార్థ సేవకు ప్రసిద్ధి చెందిన హనుమంతుడి జన్మదినోత్సవం. కేసరి అంజన దేవిల తనయుడు ఆంజనేయుడు. హనుమంతుడు కేసరి అని కూడా పిలుస్తారు. ఆంజనేయస్వామి ధైర్యం, నిస్వార్థ సేవ అంకితభావానికి ప్రతీక. మన దేశంలోని హిందువులు మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు ఈ రోజును హనుమతుండిని అత్యంత భక్తిశ్రద్దలతో పూజిస్తారు. ఈ రోజున భక్తులు బజరంగ బలి ఆశీర్వాదం కోసం రామలయలను, హనుమంతుడి ఆలయాలను సందర్శిస్తారు. ఉపవాసం ఉంటారు. హనుమాన్ చాలీసాను జపిస్తారు. అయితే ఈ ఆధ్యాత్మిక వేడుకను జరుపుకోవడానికి అనుసరించాల్సిన నిర్దిష్ట సంప్రదాయాలు, నిబంధనలు ఉన్నాయి. అలాగే నివారించాల్సిన పద్ధతులు కూడా ఉన్నాయి. దృక్ పంచాంగం ప్రకారం చైత్ర మాసం పౌర్ణమి తిథి శనివారం, ఏప్రిల్ 12వ తేదీ హనుమంతుడి జయంతిని పౌర్ణమి రోజు జరుపుకోనున్నారు. హిందూ మతంలో ముఖ్యమైన పంగడ కనుక చాలా మంది ఈ రోజు ఉపవాసం ఉంటారు. హనుమంతుడిని అత్యంత భక్తిశ్రద్దలతో పుజిస్తారు.

## ఏడాది తర్వాత రెడ్ బుక్ మడిచి ఎక్కడ పెట్టుకుంటారు?: జోగి రమేశ్



హైదరాబాద్,ఏప్రిల్11( జర్నలిస్ట్ వార్త):
తనపై అక్రమ కేసులు పెట్టి ఏదో సాధించాలనుకుంటున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేసే హక్కు కూడా తమకు లేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఇంటిపై దాడి చేసిన కేసులో సీఐడీ విచారణకు జోగి రమేశ్ ఈరోజు హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీఐడీ విచారణకు హాజరయ్యానని చెప్పారు. ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గతంలో తమ పార్టీ అధ్యక్షుడు జగన్ ను ఉద్దేశించి సభ్య సమాజం తలదించుకునేలా వ్యాఖ్యానించారని... ఆ వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ చంద్రబాబు ఇంటి వద్దకు వెళ్లి నిరసన చేపట్టామని... అప్పుడు తనపైనే టీడీపీ శ్రేణులు దాడి చేశాయని, తన కార్లను ధ్వంసం చేశారని తెలిపారు. అక్రమ కేసులతో తనను భయపెట్టలేరని అన్నారు. సీఐడీ అధికారులు ఎప్పుడు విచారణకు రమ్మన్నా హాజరవుతానని చెప్పారు. ఎన్నాళ్లు రెడ్ బుక్ పట్టుకుని తిరుగుతారని జోగి ప్రశ్నించారు. ఏడాది తర్వాత రెడ్ బుక్ మడిచి ఎక్కడ పెట్టుకుంటారని అన్నారు. ఎల్లకాలం మీరే అధికారంలో ఉండరనే విషయం గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. మంచి పాలన ఇస్తే ప్రజలు జై కొడతారని అన్నారు. ఇటీవల ఒక సర్వే వచ్చిందని... ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే కూటమిలోని 75 మందికి డిపాజిట్లు గల్లంతవుతాయని చెప్పారు. కడుపునిండా అన్నం పెట్టిన జగనన్నను వదిలి... పలావు పెడతానని చెప్పిన చంద్రబాబును నమ్మి ఓటేశామని 70 శాతం మంది ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. చంద్రబాబు కుర్చీ కోసం సొంత పుత్రుడు, దత్త పుత్రుడు పోటీ పడుతున్నారని చెప్పారు.

# రోహిత్ శర్మ నా ఫేవరేట్ క్రికెటర్

## సన్‌రైజర్స్ విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన ఫేవరేట్ ఇండియన్ క్రికెటర్ అని, సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్ తెలిపాడు. రోహిత్ శర్మ బ్యాటింగ్ అంటే తనకు చాలా ఇష్టమని చెప్పాడు. అతని కెప్టెన్సీ కూడా అద్భుతమని కొనియాడాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఓ క్రికెట్ వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రావిస్ హెడ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఈ ఇంటర్వ్యూలో క్వశ్చన్ ఆన్సర్ సెషన్ నిర్వహించగా.. ట్రావిస్ హెడ్ తనదైన శైలిలో బదులిచ్చాడు.రోహిత్ శర్మ తన ఫేవరేట్ ఇండియన్ బ్యాటర్ అని చెప్పిన ట్రావిస్ హెడ్.. ఆస్ట్రేలియా జట్టులో ఉండాలని తాను కోరుకునే భారత ఆటగాడు కూడా అతనేనని తెలిపాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ కాకుండా ఇతర ఫ్రాంచైజీకి ఆడాలంటే ముంబై ఇండియన్స్‌ను ఎంచుకుంటానని చెప్పాడు. మూడు ప్రశ్నలకు సమాధానం రోహిత్ శర్మకు సంబంధించినవే చెప్పడంతో రోహిత్ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రోహిత్ శర్మకు ట్రావిస్ హెడ్ డై హార్డ్ ఫ్యాన్ ఉన్నట్టున్నాడుగా అని కామెంట్ చేస్తున్నారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ట్రావిస్ హెడ్ వైఫల్యం కొనసాగుతోంది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు ఆడిన ట్రావిస్ హెడ్ ఒకే ఒక్క హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. ఐదు ఇన్నింగ్స్‌ల్లో 67, 47, 22, 4, 8 పరుగులే చేశాడు. అతని వైఫల్యం జట్టు విజయవకాశాలను దెబ్బతీస్తోంది. తొలి మ్యాచ్ గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ వరుసగా 4 మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. పంజాబ్ కింగ్స్‌తో శనివారం జరిగే మ్యాచ్‌లోనైనా ట్రావిస్ హెడ్ రాణించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ట్రావిస్ హెడ్‌పై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓ అభిమాని సెల్ఫీ రిక్వెస్ట్‌ను అతను నిరాకరించడం నెట్టింట చర్చనీయాంశమైంది. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. సూపర్ మార్కెట్‌కు వచ్చిన ట్రావిస్ హెడ్‌ను కొందరు అభిమానులు సెల్ఫీ కావాలని కోరారు. అందుకు ట్రావిస్ హెడ్ నిరాకరించాడు. తాము సన్‌రైజర్స్ అభిమానులమని చెప్పినా వినిపించుకోలేదు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కాగా.. ఇంత బలుపు ఏంటని ఫ్యాన్స్ మండిపడ్డారు.



# ముంబయి ఆల్‌రౌండర్ కార్బిన్‌పై ఏడాది నిషేధం

ముంబయి ఇండియన్స్ ప్లేయర్‌కు షాక్ తగిలింది. అతడిని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు బ్యాన్ చేసింది. దీంతో ఆ ఆటగాడు పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో పాల్గొనలేడు. అతడిపై ఏడాది కాలం పాటు నిషేధం ఉంటుందని పీసీబీ వెల్లడించింది. సౌతాఫ్రికా ఆల్‌రౌండర్ కార్బిన్ బాష్ ఇటీవల పీఎస్ఎల్ ఫ్రాంచైజీ పెష్‌వార్ జల్మీకి ఎంపికయ్యాడు. మరోవైపు ముంబయి ఇండియన్స్ ప్లేయర్ లిజార్డ్ విలియమ్స్ గాయం కారణంగా దూరం కావడం వల్ల కార్బిన్ బాష్‌ను రిప్లేస్‌మెంట్‌గా తీసుకుంది. అయితే ఈ రెండు టోర్నీలు ఒకేసారి జరుగుతుండడం వల్ల కార్బిన్ ఐపీఎల్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. పీఎస్ఎల్ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నాడు. దీంతో తమతో చేసుకున్న ఒప్పందం ఉల్లంఘించినందుకు పీసీబీ అతడికి లీగల్ నోటీసులు పంపింది. అలాగే కార్బిన్‌పై ఏడాది నిషేధం విధించింది. కాగా, ఈ సస్పెన్షన్‌పై బాష్ స్పందించాడు. పీఎస్ఎల్ నుంచి వైదొలగినందుకు అక్కడి అభిమానులకు క్షమాపణలు చెప్పాడు. '%ూూా%ను తక్కువ చేయడం నా ఉద్దేశం కాదు. ముంబయి ఇండియన్స్ బలమైన ఐపీఎల్ జట్టు మాత్రమే కాదు. ఇతర లీగ్‌ల్లో కూడా ముంబయి ఫ్రాంచైజీలు ఉన్నాయి. అందుకే నా భవిష్యత్ కోసం ఈ నిర్ణయం తీసుకున్నాను. పీఎస్ఎల్ నుంచి వైదొలగినందుకు పాక్ అభిమానులకు సారీ చెబుతున్నా. దీనికి బాధ్యత వహిస్తా. జరిమానాతోపాటు నిషేధాన్ని కూడా అంగీకరిస్తున్నా. భవిష్యత్‌లో మళ్లీ పీఎస్ఎల్‌లో ఆడతానని ఆశిస్తున్నా' అని బాష్ పేర్కొన్నాడు.సాధారణంగా పీఎస్ఎల్ ప్రతి సీజన్ ఫిబ్రవరి, మార్చి నెలలో జరుగుతుంది. కానీ, పాకిస్థాన్ క్రికెట్ షెడ్యూల్ బిజీగా ఉండడం వల్ల ఏప్రిల్- మే విండోలోనే టోర్నీ నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 11న ఇది ప్రారంభం కానుంది. దీంతో ఐపీఎల్- పీఎస్ఎల్ టోర్నీల్లో క్లాష్ ఏర్పడింది. ఈ క్రమంలోనే బాష్ పీఎస్ఎల్ కంటే ఐపీఎల్‌లో ఆడేందుకే మొగ్గు చూపాడు. అంతేకాకుండా సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో బాష్ ముంబయి కేప్ టౌన్ ఫ్రాంచైజీకి ప్రాకినిధ్యం వహిస్తున్నాడు.

# కోల్‌కతా సునాయాస విజయం..

## చెన్నైకు వరుసగా ఐదో ఓటమి



తాజా ఐపీఎల్ (%ూూా% 2025)లో చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%) వరుసగా ఐదో పరాజయాన్ని మూటగట్టుకుంది. స్వంత మైదానం అయిన చెన్నైలోని చిదంబరం స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ టీమ్ (%ఖఖ= ఐం జూఖ%) దారుణ పరాజయాన్ని చవిచూసింది. ఏకంగా 8 వికెట్ల తేడాతో ఓడిపోయింది. టాస్ గెలిచిన కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో చెన్నై టీమ్ బ్యాటింగ్‌కు దిగింది. కోల్‌కతా స్పిన్నర్ల ఉచ్చులో చిక్కుకున్న చెన్నై కష్టాల్లో పడి స్వల్ప స్కోరుకే పరిమితమైంది.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నైకు మూడో ఓవర్లో మొయిన్ అలీ షాకిచ్చాడు. డాన్ కాన్వే (12)ను పెవిలియన్ చేర్చాడు. అప్పట్నుంచి క్రమం తప్పకుండా చెన్నై వికెట్లను కోల్పోతూనే ఉంది. శివమ్ దూబే (31), రాహుల్ త్రిపాఠి (16), విజయ్ శంకర్ (29) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. రచిన్, అశ్విన్, జడేజా, హుడా, ధోనీ, నూర్ అహ్మద్, కాంబోజ్ మాత్రం సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్పిన్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై కోల్‌కతా క్వాలిటీ స్పిన్నర్లు ఎదుర్కోలేక చతికిల పడ్డారు. దీంతో చెన్నై 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 103 పరుగులు మాత్రమే చేయగలిగింది. చెన్నై బౌలర్లలో సునీల్ నరైన్ మూడు వికెట్లు దక్కించుకున్నాడు. వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా రెండేసి వికెట్లు పడగొట్టారు. మొయిన్ అలీ, వైభవ్ అరోరా ఒక్కో వికెట్ తీశారు.

104 పరుగులు స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతా సునాయాసంగా విజయం సాధించింది. ఓపెనర్లు సునీల్ నరైన్ (44), డికాక్ (23) మంచి ఆరంభాన్ని అందించారు. వేగంగా పరుగులు చేశారు. డికాక్‌ను కాంబోజ్ క్లీన్ బౌల్డ్ చేశాడు. డికాక్ అవుట్ అనంతరం క్రీజులోకి వచ్చిన రహానే (20 నాటౌట్) అచితూచి ఆడుతూ జట్టును విజయతీరాలకు చేర్చాడు. చెన్నై నిర్దేశించిన లక్ష్యాన్ని కేవలం 10.1 ఓవర్లలోనే కేకేఆర్ ఛేదించింది. దీంతో చెన్నై టీమ్ ఈ సీజన్‌లో వరుసగా ఐదో ఓటమిని మూటగట్టుకుంది. పాయింట్ల పట్టికల్లో అట్టడుగు స్థానానికే పరిమితమైంది.



# 'కాంపా' బ్రాండ్ అంబాసిడర్ గా రామ్ చరణ్...

**రిలయన్స్ తో జట్టుకట్టిన గ్లోబల్ స్టార్**

**రిలయన్స్ అధీనంలో కాంపా డ్రింక్**




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ రిలయన్స్ ఇండస్ట్రీస్ తో జట్టుకట్టాడు. రిలయన్స్ కు చెందిన ప్రముఖ శీతల పానీయాల బ్రాండ్ కాంపా డ్రింక్ కు బ్రాండ్ అంబాసిడర్ గా నియమితుడయ్యాడు. ఈ మేరకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఓ ప్రకటనలో వెల్లడించింది. 2023 మార్చిలో మార్కెట్లో రంగప్రవేశం చేసిన కాంపా వేగంగా ఎదుగుతోంది. ఈ నేపథ్యంలో, భారత్ లో అత్యధిక ప్రజాదరణ ఉన్న వ్యక్తుల్లో ఒకరైన రామ్ చరణ్ తో భాగస్వామ్యం ఒక మైలురాయి అని చెప్పవచ్చు. కాగా, రామ్ చరణ్ తో కాంపా ప్రత్యేక యాడ్ ను కూడా రూపొందించారు. 'కాంపా వాలీ జిద్ద్' పేరిట ఈ యాడ్ ను ప్రచారంలోకి తీసుకువచ్చారు. ఈ యాడ్ ను ఐపీఎల్ లోనూ, ఇతర వేదికలపైనా, టీవీల్లో, మొబైల్ వేదికలపైనా ప్రసారం చేయనున్నారు.

# లక్షకు చేరువలో పసిడి

**భారీగా పెరిగిన బంగారం ధర..**

**%అమెరికా, చైనా మధ్య తీవ్రమైన సుంకాల పోరు**

**సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం వైపు పెట్టుబడిదారుల మొగ్గు**

**హైదరాబాద్‌లో రూ. 96,430 పలికిన బంగారం ధర**

బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో పసిడి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అమెరికా, చైనా మధ్య సుంకాల పోరు తీవ్రమవుతుండటంతో, పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో పసిడి ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దేశంలో బంగారం ధరలు ఈరోజు రూ. 6 వేలకు పైగా పెరిగి రూ. 96,000 దాటింది.ఢిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ. 6,250 పెరిగి రూ. 96,450కి చేరుకుంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో సాయంత్రం రూ. 96,430 వద్ద ట్రేడ్ అయింది.అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 3,223 డాలర్ల వద్ద కొనసాగుతోంది. వాణిజ్య యుద్ధాల భయంతో పది రోజుల క్రితం ఔన్సు బంగారం ధర 3,200 డాలర్లను తాకింది. ఆ తర్వాత లాభాల స్వీకరణ కారణంగా కాస్త తగ్గింది. అయితే ఇతర దేశాలపై టారిఫ్‌ను తాత్కాలికంగా నిలుపుదల చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనాపై మాత్రం కొనసాగించారు. దీంతో అమెరికాపై చైనా 125 శాతం టారిఫ్ విధించింది. టారిఫ్ యుద్ధం ప్రభావం పసిడి ధరలపై పడుతోంది.



# భారత్‌కు ఏఐ మోడల్స్ లేవన్న బాధొద్దు..

**ఆధార్ రూపకర్త నందన్ నీలేకని వ్యాఖ్య**



%ఇంటర్నెట్ డెస్క్: భారత దేశానికి తనకంటూ 'డీప్ సీక్', 'చాట్‌జీపీటీ' లాంటి భారీ ఏఐ మోడల్స్ లేకపోవడంపై చింతించాల్సిన అవసరం లేదని ఆధార్ రూపకర్త, ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు నందన్ నీలేకని అన్నారు. భారత్ ఇప్పటికే తనకంటూ ఓ ఏఐ మిషన్‌ను ఏర్పాటు చేసుకుందని, ఎన్నో చిన్న తరహా మోడల్స్ ఉన్నాయని అన్నారు. వీటిని మరింతగా విస్తరించడంపై దృష్టి పెట్టాలని అన్నారు. గ్లోబల్ టెక్నాలజీ సమ్మిట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచాన్ని వేగంగా మార్చేస్తున్న ఏఐ విప్లవంపై కూడా పలు కీలక వ్యాఖ్యలు చేశారు %"మునుపటి సాంకేతిక విప్లవాలకు, నేటి ఏఐ విప్లవానికి మధ్య తేడా ఏంటంటే నేడు మనం కంప్యూటర్ ఆధారిత మేథోశక్తిపై ఎక్కువ నమ్మకం ఉంచాల్సిన పరిస్థితి ఉంది. మునుపటి టెక్నాలజీల్లో కచ్చితత్వంతో మనుషుల అంచాలకు తగినట్టుగా ఉండేవి. ఇప్పుడు మనం యంత్రాలు ఈ నిర్ణయాలు తీసుకోవాలని ఆశిస్తున్నాము. యంత్రాలపై నమ్మకంతో ముందుకెళుతున్నాము" అని నీలేకని అన్నారు. ఏఐ రంగంలో పోటీ ఎక్కువగా ఉన్నప్పటికీ ఇండియాకు ఉన్న బలమైన డిజిటల్ మౌలిక వసతులు (యూపీఐ, ఆధార్) అక్కరకు వస్తాయని అన్నారు. వీటి సాయంతో ఏఐ సాంకేతికతను విస్తరించొచ్చని అభిప్రాయపడ్డారు. భారీ ఏఐ మోడల్స్ రూపకల్పనలో పోటీ పడే బదులు భారత్ అవసరాలకు అందుబాటులో ఉండే బాధ్యతాయుతమైన, సమ్మిళిత ఏఐ పరిష్కారాలను కనుగొనాలని అన్నారు. ఓపెన్ ఏఐ, గూగుల్, మైక్రోసాఫ్ట్ ప్రాబల్యం ఎక్కువగా ఉన్న ఏఐ రంగంలో చైనాకు చెందిన డీప్ సీక్ ఏఐ రాక పోటీని ఒక్కసారిగా పెంచేసిన విషయం తెలిసిందే. చాట్‌జీపీటీ కోసం ఓపెన్ ఏఐ 540 మిలియన్ డాలర్లు ఖర్చు చేయగా ఓపెన్ సోర్స్ మోడల్ ఆధారిత డీప్ సీక్‌కు మాత్రం కేవలం 6 మిలియన్ డాలర్లే ఖర్చయ్యాయి. దీంతో, టెక్ కంపెనీలు వేగం పెంచాయి. తక్కువ ఖర్చుతో ఓపెన్ ఆధారిత ఏఐ ఉత్పత్తులను పలు కంపెనీలు మార్కెట్‌లోకి వడివడిగా విడుదల చేస్తున్నాయి.

# తగ్గేదేలే అంటున్న వర్మ...

## మరో సినిమా ప్రకటన



టాలీవుడ్ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తాజా చిత్రం 'శారీ' బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఈ సినిమాలో హీరోయిన్ అందాలను ఆరబోసినప్పటికీ ప్రేక్షకులు పెద్దగా పట్టించుకోలేదు. వరుసగా ఫ్లాపులు వస్తున్నప్పటికీ వర్మ ఏమాత్రం తగ్గడం లేదు. మరో సినిమాను ప్రకటించారు. 'పోలీస్ స్టేషన్ మే బూత్' అనే హారర్ చిత్రాన్ని ప్రకటించారు. 'మీరు చనిపోయిన వారిని చంపలేరు' అనేది ఈ సినిమా ట్యాగ్ లైన్. ఈ సినిమాలో మనోజ్ బాజ్ పేయి ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమా గురించి వర్మ మాట్లాడుతూ... మనం భయపడినప్పుడు పోలీసుల దగ్గరకు వెళతామని... పోలీసులు భయపడినప్పుడు ఎక్కడకు పరుగెత్తుతారు? అనే పాయింట్ మీద కథ తిరుగుతుందని చెప్పారు. ఒక భారీ ఎన్ కౌంటర్ తర్వాత ఓ పోలీస్ స్టేషన్ దెయ్యాల స్టేషన్ గా మారుతుందని... గ్యాంగ్ స్టర్ దెయ్యాల నుంచి తప్పించుకోవడానికి పోలీసులందరూ భయంతో పరుగెత్తుతూ ఉంటారని తెలిపారు. ఈ సినిమాపై వర్మ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్టు ఆయన మాటలను బట్టి తెలుస్తోంది.

# ఎటూ తేల్చుకోలేకపోతున్న ఐశ్వర్య



సక్సెస్, ఫెయిల్యూర్ రెండూ ఆర్టిస్టులకు నిద్ర పట్టనీయవు. ఒకవేళ సక్సెస్ వస్తే ఆ సక్సెస్ ను ఎలా నిలుపుకోవాలా అని ఆలోచిస్తూ తర్వాతి సినిమాల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. అదే ఫ్లాప్ అయితే తర్వాతి సినిమా అయినా ఇంకా బెటర్ గా ఉండాలని ఆ కోణంలో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. అందుకే ఆర్టిస్టుని హిట్టూ, ఫ్లాపూ ఊపరాడనీయకుండా చేస్తాయంటారు. ఇప్పుడు తెలుగమ్మాయి ఐశ్వర్యా రాజేష్ కూడా అలాంటి పరిస్థితే ఎదుర్కొంటుంది. ఐశ్వర్యా రాజేష్ పేరుకే తెలుగమ్మాయి కానీ అమ్మడు తమిళంలోనే బాగా పాపులరైంది. తమిళంలో ఐశ్వర్య రాజేష్ ఎన్నో సినిమాలు చేసింది. వెంకటేష్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ మూవీ సంక్రాంతికి వస్తున్నాంతో ఐశ్వర్యా రాజేష్ ఈ ఏడాది మంచి హిట్ అందుకున్న విషయం తెలిసిందే. ఆ సినిమాలో భాగ్యం పాత్రలో ఐశ్వర్యా రాజేష్ నటనకు అందరూ ఫిదా అయ్యారు. వెంకటేష్ తో పోటీ పడి మరీ ఐశ్వర్య ఆ సినిమాలో నటించింది. అయితే సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ అవడంతో పాటూ అమ్మడి పాత్రకు కూడా మంచి ప్రశంసలు రావడంతో ఐశ్వర్యకు వరుస ఆఫర్లు వస్తాయని, ఆమె కూడా వరుస పెట్టి సినిమాలు చేస్తుందని అందరూ అనుకున్నారు. కానీ ఇప్పటివరకు ఐశ్వర్య తన నెక్ట్స్ తెలుగు సినిమాను ఇంకా అనౌన్స్ చేయలేదు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో అందుకున్న సక్సెస్ ను కంటిన్యూ చేయాలని ఐశ్వర్యా రాజేష్ ఎంతో జాగ్రత్తగా ఉంటూ తర్వాతి సినిమాల ఎంపికలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ ఎటూ తేల్చుకోలేకపోతుంది. కాస్త లేటైనా సరే మంచి కథ వచ్చే వరకు సినిమాను ఒప్పుకోకూడదని డిసైడింది ఐశ్వర్యా. ఆల్రెడీ రెండు స్క్రిప్ట్స్ ను పూర్తి చేసిన ఐశ్వర్య ఈ ఏడాది తర్వాత వాటిని అనౌన్స్ చేసే ఛాన్సుంది. తమిళంలో కరుప్పర్ నగరం, మోహన్ దాస్ మరియు తీయావర్ కులైగల్ నడుంగ సినిమాలకు కమిట్ అయిన ఐశ్వర్యా ఆల్రెడీ షూటింగ్ లో ఉన్న కన్నడ సినిమా ఉత్తరాకాండలో కూడా నటిస్తోంది. త్వరలోనే ఐశ్వర్య తన తెలుగు సినిమాను ప్రకటించే అవకాశముంది.

# నెగెటివ్ ప్రచారాలపై మండిపడ్డ త్రిష



సోషల్‌మీడియా వేదికగా నెగెటివిటీని వ్యాప్తి చేసే వారిపై నటి త్రిష అసహనం వ్యక్తంచేశారు. వారిది విషపూరితమైన స్వభావం అని పేర్కొన్నారు. ఇతరులపై బురద జల్లడమే వారి పనన్నారు. విషపూరితమైన వ్యక్తులు.. అసలు మీరెలా జీవిస్తున్నారు? మీకు ప్రశాంతంగా నిద్ర ఎలా పడుతుంది? ఖాళీగా కూర్చొని ఇతరులను ఉద్దేశించి సోషల్‌మీడియాలో పిచ్చిపిచ్చి పోస్టులు పెట్టడమేనా మీ పని, మిమ్మల్ని చూస్తుంటే నిజంగా భయమేస్తుంది. అని త్రిష ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. త్రిష ఈవిధమైన పోస్టులు పెట్టడం ఇదేమీ తొలిసారి కాదు. తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే వారిపై గతంలోనూ ఆమె మండిపడ్డారు. వారి ప్రవర్తన ఏమీ బాగోలేదన్నారు. అలాంటి వారి మాటలు పట్టించుకోనని చెప్పారు. ఉన్నట్టుండి త్రిష ఈవిధంగా పోస్టు పెట్టడానికి కారణం లేకపోలేదు. ఆమె నటించిన తాజా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో ఆమె రోల్‌ను కొంతమంది మెచ్చుకుంటున్నారు. ఆమె అందంగా కనిపించారని అంటున్నారు. మరికొంతమంది మాత్రం ఆమె యాక్టింగ్ ఏమీ బాలేదంటున్నారు. తమిళం తెలిసినప్పటికీ సినిమాలోని తన పాత్రకు వేరే వారితో డబ్బింగ్ చెప్పించడం ఏమిటని ఆమెను ప్రశ్నిస్తున్నారు.

# మాస్ జాతరతో వస్తోన్న రవితేజ




వరుసగా చిత్రలు ఫెయిల్ అవుతున్నా...గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తూ తన ఎనర్జీని ప్రూవ్ చేస్తూ మాస్ మహారాజా రవితేజ దూసుకెళ్తున్నారు. -టైగర్ నాగేశ్వరరావు, ఈగెల్ సినిమాల తర్వాత మిస్టర్ బచ్చన్ సినిమా ద్వారా ప్రేక్షకులను పలకరించిన రవితేజకు ఆశించిన ఫలితం మాత్రం రాలేదు. దీంతో ఎలాగైనా హిట్ కొట్టాలనే పట్టుదలతో మరో మాస్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇందులో భాగంగానే భాను బోగవరపు దర్శకత్వంలో రూపొందుతున్న 'మాస్ జాతర' అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. రవితేజ కెరీర్‌లో ఇది 75వ సినిమా కావడంతో ఫ్యాన్స్‌లో ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.సూర్యదేవర నాగవంశీతో పాటు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన శ్రీలీల హీరోయిన్‌గా మరోమారు జోడి కట్టింది. ఇద్దరి ఎనర్జీ కలిసితే స్క్రీన్ మీద పండగే అంటున్నారు ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌కి మంచి ఆదరణ ఉంది. ఇకపోతే తాజాగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్ 'టూ మేరా లవర్' ను ఏప్రిల్ 14 న విడుదల చేయబోతున్నట్టు- చిత్రబృందం ప్రకటించింది. మాస్ బీట్, రవితేజ-శ్రీలీల ఎనర్జీ తో ఈ సాంగ్ సంగీత ప్రియులను ఊపేస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ పాటకు మాస్ ట్యూన్స్ స్పెషలిస్ట్ భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్, పోస్టర్స్ సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. అభిమానులకు ఈ 'మాస్ జాతర' పండుగలా మారనుంది.

# మే 9ననే హరిహరవీరమల్లు

## రూమర్స్‌కు చెక్ పెట్టిన మూవీ మేకర్స్




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతోన్న సినిమా 'హరిహర వీరమల్లు'. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందుతోంది. తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో రిలీజ్ కానుంది. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు నిర్మిస్తున్న ఈ చిత్రం మే 9న విడుదల అవుతున్నట్లు- ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. అయితే హరిహర వీరమల్లు విడుదల ఆలస్యం కానున్నట్లు- కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ రూమర్స్‌పై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. మే 9న హరిహర వీరమల్లు సినిమాను విడుదల చేయనున్నట్లు- మేకర్స్ సోషల్ మీడియాలో తెలిపారు. 'రీ రికార్డింగ్, డబ్బింగ్, వీఎఫ్‌ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మెరుపు వేగంతో పనులు దూసుకుపోతున్నాయి. ఈ వేసవికి అద్భుతమైన సినిమాను ప్రేక్షకులకు అందిస్తాము. మే 9న హరిహర వీరమల్లు బిగ్ స్క్రీన్‌లలో విడుదల అవుతుంది. మునుపెన్నడూ చూడని సినిమాటిక్ అనుభూతికి ప్రేక్షకులు సిద్ధంగా ఉండండి' అని మేకర్స్ ట్వీట్ చేశారు. పవన్‌కు సంబంధించిన ఓ కొత్త పోస్టర్‌ను సైతం రిలీజ్ చేశారు. ఈ పోస్టుతో నెట్టింట రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టారు.హరిహర వీరమల్లు సినిమా రెండు భాగాలుగా రానుంది. తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఈ చిత్రానికి ఎంఎం కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఇందులో పవన్ కళ్యాణ్ సరసన నిధి అగర్వాల్ నటించారు. అనుపమ్ ఖేర్, బాబీ దేవోల్, నోరా ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్త తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పవన్ ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉండడంతో ఈ సినిమా షూటింగ్ లేట్ అయింది. ముందుగా మార్చి 28న విడుదల చేయాలని భావించినా.. మే 9కు వాయిదా వేశారు.

# పూరి,ఛార్మిల సినిమా లో టబూ?



వరుస డిజాస్టర్లతో ఇబ్బంది పడుతున్న పూరి జగన్నాథ్, విజయ్ సేతుపతితో ఒక సినిమా తీస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాని ఛార్మి కౌర్ నిర్మాతగా నిర్మించబోతున్నారు. ఇక ఈ సినిమాకి సంబంధించి అనేక విషయాలు తెరమీదకి వస్తూనే ఉన్నాయి. ఈ మధ్యకాలంలో ఈ సినిమాలో టబూ లేదా రవినా టాండన్, ఇద్దరిలో ఒకరు కీలక పాత్రలో నటించే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. అయితే, ఎట్టకేలకు టబూ ఫిక్స్ అయింది. ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ, పూరి జగన్నాథ్, ఛార్మితో కలిసి టబూతో ఉన్న ఒక ఫోటోని సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. పూరి జగన్నాథ్ చెప్పిన లైన్ విని సేతుపతి బాగా ఎక్సైటెడ్ అయ్యాడని, ఎప్పుడెప్పుడు సినిమా మొదలు పెడదామా అని ఎదురు చూస్తున్నాడని అంటు-న్నారు. ఇక ఈ సినిమాలో టబూ ఒక పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నట్లు-గా ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాతో పూరి జగన్నాథ్ మంచి కంబ్యాక్ ఇస్తాడని ఆయన అభిమానులు ఆశిస్తున్నారు.

# విశ్వంభర రామరామ పాట ప్రోమో విడుదల



చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం'విశ్వంభర.' యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాపై అభిమానుల్లో అంచనాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఈ చిత్రం నుంచి తొలి గీతం 'రామ రామ'ను ఈ శనివారం విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా పోస్టర్ రిలీజ్ చేసింది. పోస్టర్‌లో చిరంజీవి చుట్టూ పిల్లలు హనుమంతుడి వేషధారణలో ఉన్నారు. అలాగే బ్యాక్‌డ్రాప్‌లో రాముడి విగ్రహం ఉంది. 'రామ రామ' పాటను రామజోగయ్య శాస్త్రి రాయగా, ఎం.ఎం.కీరవాణి స్వరపరిచారు. కాగా, ఈ చిత్రంలో త్రిష కృష్ణన్, ఆశికా రంగనాథ్ హీరోయిన్లు. కునాల్ కపూర్ కీలక పాత్రలో నటిస్తున్నారు.